# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ శనివారం | 17 మే 2025 | ■ 12 పేజీలు




2

## దినసరి కూలీగా మోడల్ విలేజ్ సర్పంచ్

- చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు రాక..
- ఉపాధి పనులకు మాజీ సర్పంచులు
- పెండింగ్ బిల్లులు చెల్లించాలని వేడుకోలు





- భూ భారతితో కష్టాలు తీరుస్తాం
- ఆగస్టు నుంచి భూ సమస్యలకు చెల్లు
- దొరగారి ధరణితో పాతాళానికి రైతులు
- ఈ విషయం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే చెప్పారు
- మేం ఏం చేసినా ప్రతిపక్షాలు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాయి..
- ప్రభుత్వ పథకాలు నిరంతర ప్రక్రియ
- రెవెన్యూ శాఖ మంత్రి శ్రీనివాస్‌రెడ్డి
- బీఆర్ఎస్ నిర్లక్ష్యంతోనే భూ సమస్యలు
- ఉమ్మడి ఆదిలాబాద్ ఇంచార్జీ మంత్రి సీతక్క
- పెంచికల్‌పేట్, కుంటాలలో భూభారతి అవగాహన సదస్సులు



# దేశానికే రోల్ మోడల్ భూ భారతి



7లో

■ ప్రభాత సమాచారం, ముథోల్ / ఆసిఫాబాద్

రాష్ట్రంలో భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం తెచ్చిన భూ భారతి చట్టం దేశానికే రోల్ మోడల్‌గా నిలుస్తుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్‌పేట్, నిర్మల్ జిల్లా కుంటాల మండల కేంద్రాల్లో భూభారతి చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులో పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ జూన్ 2 నాటికి పైలెట్ ప్రాజెక్టు మండలాల్లో భూ సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. ఆగస్టు 15 నుంచి భూ సమస్యతో ఏ ఒక్కరైతు కూడా ప్రభుత్వ కార్యాలయానికి రాకూడదన్న ఉద్దేశంతోనే తమ ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా నాలుగు జిల్లాలతో పాటు మిగతా 28 జిల్లాల్లో ఒక్కొక్క మండలంలో పైలట్ ప్రాజెక్టు కింద భూభారతి చట్టాన్ని అమలు చేస్తున్నట్టు తెలిపారు. ధరణి ఫోల్డర్‌ను అమలు చేయడం వల్ల భూ రికార్డులు తారుమారు అయ్యాయని, వేల కోట్ల విలువచేసే భూసంపదను కొందరు దోచుకుని దాచుకున్నారని ఆరోపించారు. పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన భూభారతి చట్టంలో ఇప్పటివరకు 41 వేల దరఖాస్తులు వచ్చాయని వాటిలో 30 వేల దరఖాస్తులను పరిష్కరించేందుకు అవకాశం ఉందని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ తెచ్చిన ధరణిలోని లోపాలతో ప్రజలు, రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. సమస్యల పరిష్కారిన్ని కోరుకున్న విధంగా భూభారతి చట్టాన్ని రూపకల్పన చేసినట్లు వివరించారు.

---

## ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే పీడీ యాక్ట్

- మున్సిపల్ భూమిని కబ్జా చేసి ఇద్దరిపై కేసు నమోదు
- కేసు ఒకరి అరెస్ట్, పరారీలో మరొకరు..
- వివరాలు వెల్లడించిన ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్ రెడ్డి
- ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చర్యలు తప్పవు..




6లో

ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే పీడీయాక్ట్ కేసులు నమోదు చేస్తామని ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్ రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ మేరకు ఆయన వివరవాలు వెల్లడించారు. పట్టణంలో కోట్లాది రూపాయల విలువైన మున్సిపల్ భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఆయన పేర్కొన్నారు. ఎరైనా అక్రమ పద్ధతిలో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిపై నాన్‌బెయిలబుల్ కేసులతో పాటు పీడీయాక్ట్ నమోద చేస్తామన్నారు.

## కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి

- యాసంగి ధాన్యం సేకరణపై కలెక్టర్ల వీడియోకాన్ఫరెన్సులో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి
- కొనుగోలు ప్రక్రియను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన నిర్మల్ కలెక్టర్



12

## డెంగీ, మలేరియాపై అప్రమత్తంగా ఉండాలి

- వ్యక్తిగత బాధ్యతతో డెంగీ నివారణ
- డెంగీ నివారణకు కృషి చేయాలి
- దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి
- ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా

దోమలతో వ్యాప్తి చెందే డెంగీ, మలేరియా, పైలేరియా తదితర వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా అన్నారు. డెంగీ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఆదిలాబాద్ పట్టణంలోని కేఆర్కే కాలనీలోని బస్తీ దవాఖానలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ రాజర్షి షాకు డీఎంహెచ్‌వో పూల మొక్కను అందజేసి స్వాగతం పలికి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## క్రాప్ హాలిడే ప్రకటించుకున్న రైతులు



## అకాల వర్షంతో అన్నదాత అరి గోస..!



వివరాలు 12లో

- అకాలవర్షానికి నీటితో ముద్దయిన చేతికందిన పంట..
- ఆదిలాబాద్ జిల్లాలో రెండు రోజులుగా జోరువానలతో అన్నదాతల తీవ్ర ఇబ్బందులు
- ఇచ్చోడ, సిరికొండ మండలాల్లో భారీ వర్షం
- తాంసిలో పిడుగుపాటుకు రావి చెట్టు దగ్ధం
- పలు చోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం

# కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి

◆ యాసంగి ధాన్యం సేకరణపై కలెక్టర్ల వీడియోకాన్ఫరెన్సులో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి
◆ కొనుగోలు ప్రక్రియను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన నిర్మల్ జిల్లా కలెక్టర్







**నిర్మల్, మే 16 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో యాసంగి ధాన్యం సేకరణ ప్రక్రియలో ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా సజావుగా సాగుతోందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. హైదరాబాద్ నుండి శుక్రవారం మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలసి జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇప్పటివరకు జిల్లాల వారీగా కొనుగోలు చేసిన ధాన్యం, అంచనాల వివరాలను కలెక్టర్లతో సమీక్షించారు. రైతుల నుంచి వరి ధాన్యాన్ని సమర్థవంతంగా కొనుగోలు చేసి, వెంటనే మిల్లులకు తరలించాలని సూచించారు. లారీల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని, ఎక్కడా అధికంగా తూకం వేయకూడదని అధికారులకు మంత్రి స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగుతుందని తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో కొనుగోలు చేసిన వరి ధాన్యం వివరాలు, ఇంకను కొనుగోలు చేయాల్సిన అంచనాలు వెల్లడించారు. కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, కొనుగోలు ప్రక్రియను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్‌లు అందుబాటులో ఉంచాలని, ట్యాబ్‌ల ద్వారా రోజువారీగా కొనుగోలు వివరాలు నమోదు చేయాలని సూచించారు. రిజిస్టర్లు పకడ్బందీగా నిర్వహించాలని, తేమ పేరుతో రైతులనుండి అధికంగా ధాన్యం సేకరిస్తే సంబంధిత కేంద్రాల నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే 60 శాతం ధాన్యం సేకరణ పూర్తి అయిందని, రైతులెవరూ ఆందోళన చెందవద్దని ప్రతి ధాన్యపు గింజను కొనుగోలుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవో, ఇంచార్జ్ డిఎస్‌ఓ కోమల్ రెడ్డి, సివిల్ సప్లయిస్ డిఎం సుధాకర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



మైనార్టీ గురుకులాల్లో ప్రవేశాల కోసం

# దరఖాస్తుల ఆహ్వానం

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, మే 16 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని మైనార్టీ గురుకుల విద్యా సంస్థలలో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరితో కలిసి విద్యాసంస్థలలో ప్రవేశాల సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మైనార్టీ గురుకులాలలో ప్రవేశం కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మైనార్టీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మైనార్టీ గురుకుల విద్యా సంస్థలలో 5వ తరగతి, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని, అర్హత గల మైనార్టీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమీ సమన్వయకర్త రిజ్వాన్, మంచిర్యాల కళాశాల, పాఠశాల ప్రిన్సిపల్ సంధ్య, చెన్నూర్, బెల్లంపల్లి ప్రిన్సిపాల్‌లు గోపి, సమ్మయ్య, నీలు సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా భవన నిర్మాణ పనులను పూర్తి చేయాలి

◆ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, మే 16 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం జిల్లా కేంద్రంలో చేపట్టిన మహిళా భవనం నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాతమంచిర్యాల ప్రాంతంలో నిర్మించ తలపెట్టిన మహిళా భవనం నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం జిల్లా కేంద్రంలో చేపట్టిన మహిళా భవనం నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని, గుత్తేదారుల సమన్వయంతో తగిన చర్యలు తీసుకోవాలన్నారు. సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలపై చట్టపరమైన చర్యలు



**ఆసిఫాబాద్, మే 16 (ప్రభాత సమాచారం)**
బాల్య వివాహాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని డీసీపీవో బుర్ర మహేష్ శుక్రవారం చెప్పారు. ఆసిఫాబాద్ మండలంలోని రహపల్లి గ్రామంలో మైనర్ అమ్మాయికి బాల్య వివాహం జరుగుతున్నట్లు సమాచారం అందుకున్న వెంటనే, సంబంధిత గ్రామానికి వెళ్లి బంధువులు, కుటుంబ సభ్యులు, కుల పెద్దలకు బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలను వివరించారు. వివాహాన్ని ప్రోత్సహించిన వారిపై కేసులు నమోదవుతాయని, చట్టపరమైన సమస్యలు ఎదురవుతాయని వారిని కౌన్సిలింగ్ ద్వారా హెచ్చరించారు. జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలన కోసం కట్టుబడి అన్ని చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్న డీసీపీవో, బాల్య వివాహాలు జరిపితే రెండు సంవత్సరాల జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమానా విధించడంతో పాటు నాన్-బైలబుల్ కేసులు కూడా నమోదు చేస్తామని తెలిపారు. ఇటీవల 'ప్రభాత సమాచారం' దినపత్రికలో బాల్య వివాహాలపై ప్రత్యేక కథనం ప్రచురితమైన విషయం పాఠకులకు విధితమే. అయితే ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే 1098 టోల్ ఫ్రీ నెంబర్ లేదా 112కు వెంటనే సమాచారం ఇవ్వమని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సోషల్ వర్కర్ ప్రవీణ్ కుమార్, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ బాల్ ప్రవీణ్ కుమార్, కౌన్సిలర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.



దినసరి కూలీగా

# మోడల్ విలేజ్ సర్పంచ్

**ఇచ్చోడ, మే 16 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ బిల్లులను క్లియర్ చేయడంలో జాప్యం చేయడంతో ఆదర్శ గ్రామం ముఖ్రా (కె) సర్పంచ్ గాడ్గే మీనాక్షి, ఆమె భర్త సుభాష్ దినసరి కూలీలుగా మారారు. ముఖ్రా (కె) గ్రామంలో ఎన్‌ఆర్‌ఈజీఏలో భాగంగా మీనాక్షి, సుభాష్ దంపతులు రోజువారి కూలీలో భాగంగా భూమిని తవ్వే పనికి వెళ్తున్నారు. ప్రభుత్వం వివిధ అభివృద్ధి కార్యకలాపాలకు సంబంధించి బిల్లుల చెల్లింపులో విపరీతమైన జాప్యం చేయడం కారణంగా తాము తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నట్లు వారు చెప్పారు. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం బిల్లులను సకాలంలో చెల్లించిందని ఈ సందర్భంగా వారు గుర్తు చేసుకున్నారు. పెండింగ్ బిల్లులను వీలైనంత త్వరగా చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అభివృద్ధి ప్రాజెక్టులకు సంబంధించిన బిల్లుల చెల్లింపులో జాప్యం కారణంగా గ్రామీణ పౌర సంస్థల ప్రజా ప్రతినిధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. వారికి వేరే మార్గం లేకుండా పోవడంతో ఉపాధి పథకంపై ఆధారపడుతున్నట్లు తెలిపారు. వివిధ అంశాలలో రాణించినందుకు ముఖ్రా (కె) గ్రామానికి ఐదు జాతీయ అవార్డులు వచ్చాయి. 2023లో కేంద్ర పంచాయతీరాజ్ మంత్రి గిరిరాజ్ సింగ్ నుండి జాతీయ స్థాయి గ్రామ ఉర్జా స్వరాజ్ విశేష్ అవార్డు అలాగే రూ. 50 లక్షల నగదు ప్రోత్సాహకాన్ని అందుకుంది. వివిధ పథకాలను సమర్థవంతంగా అమలు చేసినందుకు మోడల్ విలేజ్ 2023లో స్వచ్ఛ సుజల్ శక్తి సమ్మాన్, 2022లో జీవవైవిధ్య అవార్డు, 2020లో స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డును గెలుచుకుంది. 2024 మార్చి 31న హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో నిర్వహించిన జాతీయ పంచాయతీ అవార్డుల వేడుక 2021-22లో మూడు అవార్డులను గెలుచుకుంది.

# మంత్రివర్గ విస్తరణపై ఏలేటి సంచలన వ్యాఖ్యలు



**నిర్మల్, మే 16 (ప్రభాత సమాచారం)**
మంత్రివర్గ విస్తరణకు సంబంధించి బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కొత్త మంత్రివర్గ విస్తరణను అడ్డుకుంటున్న సూత్రధారి సీఎం రేవంత్ రెడ్డి అని అన్నారు. శుక్రవారం మీడియాతో నిర్వహించిన చిట్ చాట్‌లో మహేశ్వర రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రం దివాలా తీసిందని సీఎం ప్రకటించినా కూడా.. డిప్యూటీ సీఎం భట్టి ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. సీఎం, భట్టికి విభేదాలున్నాయని, ఉద్యోగుల విషయంలో రేవంత్ చేసిన వ్యాఖ్యలపై మంత్రివర్గంలో విబేధాలు వచ్చాయన్నారు. సీఎంకు మంత్రులు మద్దతుగా లేరన్నారు. రాష్ట్రంలో ఫైనాన్షియల్ ఎమర్జెన్సీని పెట్టి సంక్షేమ పథకాలు, ఉద్యోగుల బకాయిలు ఎగ్గొట్టేందుకు చూస్తున్నారని విమర్శించారు. ఆర్థిక ఎమర్జెన్సీ స్టేట్‌మెంట్‌ను మిగతా మంత్రులు వ్యతిరేకిస్తున్నారని మంత్రి మండలి రెండుగా చీలిందంటూ వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రికి హైకమాండ్‌కు గ్యాప్ కంటిన్యూ అవుతోందన్నారు. రాహుల్ గాంధీ హైదరాబాద్ వచ్చినా రేవంత్‌ను పలకరించలేదన్నారు. రేవంత్ వ్యాఖ్యలు పదేళ్లు కాంగ్రెస్ అధికారంలో లేకుండా చేసేలా ఉన్నాయని బహిరంగగానే కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారన్నారు. ఫైనాన్సియల్ ఎమర్జెన్సీ పెట్టాలనే ఆలోచనతోనే చీఫ్ సెక్రటరీగా రామకృష్ణ నియామకం జరిగిందన్నారు. మంత్రులకు సీఎం అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని, దీంతో మంత్రులు ఇబ్బంది పడుతున్నారన్నారు.

# 1 లక్షా 12 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాం

## యాసంగి ధాన్యం సేకరణపై మంత్రుల వీడియోకాన్ఫరెన్సులో మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్






**మంచిర్యాల, మే 16 (ప్రభాత సమాచారం)**
రాష్ట్రంలో ఎలాంటి అవంతరాలు లేకుండా వరిధాన్యం సేకరణ జరుగుతుందని రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర రవాణా, వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చౌనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమీషనర్ డి.ఎస్.చౌహాన్ లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, ఇందులో భాగంగా అన్ని జిల్లాలలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి కనీస మద్దతు ధర చెల్లిస్తూ నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని తెలిపారు. సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల అదనపు బోనస్ చెల్లిస్తుందని, ధాన్యం విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా తాగునీరు, నీడ, ఓ.ఆర్.ఎస్. సదుపాయాలు కల్పించడంతో పాటు గోనె సంచులు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. ఈసారి రాష్ట్రంలో యాసంగి సీజన్లో రికార్డు స్థాయిలో వరిధాన్యం అయిందని, ధాన్యం సేకరణను మహాయజ్ఞంలా భావిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో 60.14 లక్షల ఎకరాలలో వరి సాగు చేయగా 129 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చిందని, రాష్ట్ర వ్యాప్తంగా 8 వేల 329 కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 49 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువస్తున్నందున కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. లారీలు, హమాలీల కొరత తలెత్తకుండా ప్రణాళికబద్ధంగా కృషి చేయాలని, ధాన్యం నిల్వ చేసుకునేందుకు వీలుగా ఇంటర్మీడియట్ గోదాములను గుర్తించాలని, అకాల వర్షాల వల్ల ధాన్యం నిల్వలు తడిసిపోకుండా వాతావరణ పరిస్థితుల గురించి క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది ముందుస్తుగా రైతులకు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సమాచారం అందించి వారిని అప్రమత్తం చేయాలని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులకు అవకాశం లేకుండా సజావుగా కొనుగోలు ప్రక్రియ పూర్తి చేసే విధంగా అధికారులు అంకిత భావంతో పని చేయాలని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి అవాంతరాలు లేకుండా పర్యవేక్షించాలని, నూతన రేషన్ కార్డులు, కుటుంబ సభ్యుల పేర్ల నమోదు కోసం వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించాలని, అనర్హులకు ఎట్టి పరిస్థితులలో కార్డులు మంజూరు చేయకూడదని తెలిపారు.

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో 345 కేంద్రాలు ప్రారంభించి 292 కొనుగోలు కేంద్రాల ద్వారా 14 వేల 281 మంది రైతుల వద్ద నుండి 1 లక్షా 12 వేల టన్నుల వరిధాన్యం కొనుగోలు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో 97 కోట్ల 63 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. రైతుల వద్ద నుండి పూర్తి స్థాయిలో నిబంధనల ప్రకారం వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. నిత్యం 4 వేల నుండి 8 వేల టన్నుల ధాన్యం కాంటా చేసి 358 లారీల ద్వారా 6 వేల నుండి 8 వేల టన్నుల ధాన్యం కరీంనగర్లోని 56 మిల్లులకు, జిల్లాలోని 20 మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి రోజు దాదాపు 5 కోట్ల రూపాయల నుండి 8 కోట్ల రూపాయలు సంబంధిత రైతుల బ్యాంక్ ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతు ఆటోమెటిక్ యంత్రంతో శుభ్రం చేసి కొనుగోలు కేంద్రాల వద్దకు నిబంధనల ప్రకారం ధాన్యం తీసుకువచ్చేలా రైతులకు అవగాహన కల్పించడంతో పాటు అకాల వర్షాల సమయంలో కేంద్రాలలో టార్పాలిన్లను అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. ధాన్యం కొలతలు పరీక్షించి గ్రేడ్ ఎ, సాధారణ రకాలను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కొనుగోలు కేంద్రాలలో తాగునీరు, నీడ, ఓ.ఆర్.ఎస్., గోనె సంచులు, టార్పాలిన్లు ఇతర అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### పరిసరాల పరిశుభ్రతే

# డెంగీ నివారణకు మార్గం

**ఇచ్చోడ, మే 16 (ప్రభాత సమాచారం)**
జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఇచ్చోడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది డెంగ్యూ అవగాహన ర్యాలీని నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం వద్ద ర్యాలీని డాక్టర్ మధురిమ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డెంగ్యూ నివారణలో ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, గ్రామ పంచాయతీ అందరూ భాగస్వామ్యం కావాలని, తద్వారా దోమల నిర్మూలన చేయవచ్చున్నారు. డెంగ్యూ లాంటి జ్వరాలు రాకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. డెంగ్యూ నివారణకు అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. డెంగ్యూ పరీక్ష నిర్ధారణలో ఆయుస్మాన్ భవ ఆరోగ్య కేంద్రాల వరకు డెంగ్యూ కిట్లను పంపిణీ చేశామన్నారు. దోమల నిర్మూలనను చేపడితే డెంగ్యూ నివారణ జ రుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది అప్తాలిక్ అసిస్టెంట్ భాస్కర్,రాథోడ్ కైలాస్, ఉత్తం, రాజమణి, సుధా, తదితరులు పాల్గొన్నారు.



# దేవాలయాల అభివృద్ధికి కృషి



**నిర్మల్, మే 16 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లాలో దేవాలయాల అభివృద్ధికి దేవాదా య శాఖ మంత్రిగా తాను ఎంతో కృషి చేశానని మాజీ మంత్రి ఏ.ఇంద్రకరణ్‌రెడ్డి అన్నా రు. సోన్ మండలంలోని మాదాపూర్‌లో శుక్రవారం నిర్వహించిన పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఆయన పాల్గొని పూజలు నిర్వహించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 1200 దేవాలయాలకు నిధులు మంజూరు చేయడంతో నిర్మాణాలు పూర్తయి భక్తులు ప్రతినిత్యం పూజలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీకాంత్ యాదవ్ పార్టీ నాయకులు రమేష్‌రెడ్డి, గంగారెడ్డి. ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

# 'బాసర క్షేత్రాన్ని వివాదాల్లోకి లాగడం పద్ధతి కాదు'

**ముథోల్, మే 16 (ప్రభాత సమాచారం)**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బాసర సరస్వతీ అమ్మవారి ఆలయాన్ని అనవసరంగా వివాదాల్లోకి లాగడం పద్ధతి కాదని మాజీ పీఏసీఎస్ చైర్మన్ నూకం రామారావు అన్నారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆలయ ప్రధాన అర్చకునిపై దాడి చేయడం అనే పదం వాడడం సబబు కాదన్నారు. పూజారితో వాగ్వాదం జరిగిన మాట వాస్తవమేనని, కానీ దాడి చేశాను అని అనడం అవివేకమని పేర్కొన్నారు. ఆలయానికి చెందిన ప్రధాన అర్చకునిగా వేద భారతి పీఠంపై అక్కసు చూపెట్టడం పద్ధతి కాదని వారించాను తప్ప దాడి చేయలేదన్నారు. తనపై దాడి చేశారు అని అనడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. చిన్న విషయాన్ని పెద్దదిగా చూపెట్టి మిగతా పార్టీ నాయకులు తమ పబ్బంగడుపుకోవడానికి ఆలయ ప్రధాన అర్చకుడిని ఓ పావుగా వాడుకుంటున్నారని ఆయన విమర్శించారు. త్వరలోనే అన్ని నిజాలు బయటపడతాయని పేర్కొన్నారు. అంత వరకు అందరూ సమయమనం పాటించాలన్నారు. విలేకరుల సమావేశంలో ఆయా పార్టీల నాయకులు బిద్దూర్ రమేష్, శివాజీ గంగా రావు, విజయరావు, గణేష్ రాజేందర్, నరేష్ పాల్గొన్నారు.






# బాధ్యతలు స్వీకరించిన విద్యాధికారి

**లక్షెట్టిపేట, మే 16 (ప్రభాత సమాచారం)**
లక్షెట్టిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న జి. శైలజ లక్షెట్టిపేట అదనపు మండల విద్యాధికారిగా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారం చేస్తానని తెలిపారు. విధి నిర్వహణలో భాగంగా నిత్యం ప్రభుత్వ పాఠశాలలను పర్యవేక్షిస్తానన్నారు. ప్రతి ఒక్క విద్యార్థికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తానన్నారు. అలాగే విద్యార్థులకు ఉత్తమమైె విద్యనందించేందుకు ఉపాధ్యాయులతో కలిసి సమష్టిగా పనిచేస్తానన్నారు.

# ట్రాన్స్ జెండర్లకు గుర్తింపు కార్డులు

**మంచిర్యాల, మే 16 (ప్రభాత సమాచారం)**
జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ట్రాన్స్ జెండర్లకు గుర్తింపు కార్డులు, ధృవపత్రాలు పంపిణీ చేయడం జరిగిందని జిల్లా సంక్షేమశాఖ సీనియర్ అసిస్టెంట్ మల్లేష్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ల సంక్షేమం కోసం అనేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇందులో భాగంగా జిల్లాలో అర్హత గల 7 మంది ట్రాన్స్ జెండర్లకు గుర్తింపు కార్డులు, ధృవపత్రాలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో సంక్షేమశాఖ జూనియర్ అసిస్టెంట్ శ్రీరామమూర్తి, ఎఫ్.ఆర్.ఓ. ఎండి. ఫర్జానా బేగం, ట్రాన్స్ జెండర్లు పాల్గొన్నారు.



# సీపీఐ మహాసభలను విజయవంతం చేయాలి

**బెల్లంపల్లి, మే 16 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి భారత కమ్యూనిస్టు పార్టీ పట్టణ 21వ మహాసభ ఈనెల 25న జరుగుతుందని ఆ పార్టీ పట్టణ కార్యదర్శి రాజమౌళి తెలిపారు. గురువారం మహాసభకు సంబంధించిన కరపత్రాలను స్థానిక సీపీఐ కార్యాలయంలో ఆవిష్కరించారు. 25న బాసెట్టి గంగారం విజ్ఞాన్ భవన్‌లో జరుగుతుందని సీపీఐ పట్టణ కార్యదర్శి రాజమౌళి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీపీఐ పార్టీ ఆవిర్భవించి నేటికీ 100సంవత్సరాల కాలంలో దేశ స్వాతంత్ర కోసం దేశ ప్రజల అనేక సమస్యలపై అలుపెరగని పోరాటాలు, రైతాంగ సాయుధ పోరాటాలు జరిగాయన్నారు. ఎంతో మంది కామ్రేడ్స్‌ను కోల్పోయిన పార్టీ ఆత్మ ధైర్యంతో ముందుకు పోతున్నదని తెలిపారు. 70 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ఇంకా పేదరికంలో ఆకలి చాలు, నిరుద్యోగ సమస్య ఉందని వాపోయారు. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, ప్రజాసంక్షేమ పథకాలను అమలు చేయాలని, కేసిఆర్ ప్రభుత్వంలో జరిగిన అవినీతిని వెతికి తీయాలని డిమాండ్ చేశారు.



బెల్లంపల్లి అభివృద్ధికై మున్సిపల్‌లో జరిగిన అవినీతిపై, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాస్ స్కీమ్, పోడు భూముల పట్టాలు ఇవ్వాలని, సింగరేణి పాత క్వాటర్లో నివాసం ఉంటున్న వారికి పట్టాలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు వెంకటస్వామి, పూర్ణిమ, కార్యవర్గ సభ్యులు చిప్ప నరసయ్య, మండల కార్యదర్శి లక్ష్మీనారాయణ, సరోజ, ఉపేందర్, రత్నం రాజం, రామచందర్ తదితరులు పాల్గొన్నారు.



# తీరనున్న ఇసుక కష్టాలు

- ఇసుక తీసేందుకు నిబంధనల మేరకు అనుమతులు
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల, మే 16 (ప్రభాత సమాచారం)
జిల్లాలో ఇసుక తీసేందుకు నిబంధనల మేరకు అనుమతులు జారీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కలెక్టర్ చాంబర్ జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్‌తో కలిసి జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలో ఇసుక తీసేందుకు వచ్చిన ప్రతిపాదనలను పరిశీలించి నిబంధనలకులో బడి అనుమతులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈక్రమంలో అందిన దరఖాస్తులపై జిల్లా రెవెన్యూ, నీటిపారుదల, భూగర్భజల, గ్రామీణ నీటి సరఫరా, వ్యవసాయ, మైన్స్ అండ్ జియోలజీ, టిజిఎండిసి శాఖల సమన్వయంతో సమగ్ర విచారణ జరిపి అనుమతి జారీ చేసేందుకు ప్రతిపాదనలు సమర్పించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# నిర్మల్ కవికి సాహిత్య సన్మానం

సాహిత్య రంగంలో చేస్తున్న కృషిగాను..



నిర్మల్, మే 16 (ప్రభాత సమాచారం)
నిర్మల్ పట్టణానికి చెందిన ప్రముఖ కవి సంస్కృత ప్రాచ్య ప్రచార సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వెంకట్ సాహిత్య సన్మానాన్ని అందుకున్నారు. సాహిత్య రంగంలో చేస్తున్న కృషిగాను ఆయనకు హైదరాబాద్‌లోని రవీంద్రభారతి సమావేశ మందిరంలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, భవానీ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో ఈ సన్మానం చేశారు. ప్రభాకర్ సంపాదకత్వంలో వెలువడిన పహల్గాం, హాస్యం వల్లరి, గద్వాల సోమన్న రచన సప్తతి పుస్తకాల ఆవిష్కరణ సభలో పాల్గొనగా అధ్యక్షులు వైరాగ్యం ప్రభాకర్, హైదరాబాద్ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వర రావు, తెలుగు విశ్వవిద్యాలయం విజిటింగ్ ప్రొఫెసర్ డా.కాంచనపల్లి గోవర్ధన్ రాజు, విశ్వంభర పత్రిక సంపాదకులు డా.కాచం సత్య నారాయణ, చౌదరి కళా పీఠం వ్యవస్థాపకులు చౌదరి నరసింహ్మ రావు, తదితర ప్రముఖుల చేతుల మీదుగా ఈ సన్మానమును అందుకున్నారు. తెలుగు రాష్ట్రాల్లోని 136 కవులు ఈ సమావేశంలో పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

# తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు

- ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా సమీక్షా సమావేశం





ఆదిలాబాద్, మే 16 (ప్రభాత సమాచారం)
వేసవిలో గ్రామాల్లో తాగునీటి సరఫరాలో సమస్య తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ రాజర్షి షా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ తన ఛాంబర్‌లో శుక్రవారం ఈఈ, డీఈఈలతో వేసవిలో నీటి సరఫరా పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా 24 పనులు మంజూరు కాగా, 5 పనులు పూర్తయ్యాయ ని, 11 పనులు పురోగతిలో ఉన్నాయని, 8 పనులు ప్రారంభం కాలేదని మిషన్ భగీరథ ఈఈ చంద్ర మోహన్ కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ వేసవి కాలం నేపథ్యంలో ప్రజలకు తాగునీరు సరఫరాలో ఆటంకం కలగకుండా చూసుకోవాలని, అవసరం ఉన్నచోట స్థానిక వాటర్ సోర్సెస్‌ను వాటర్ ట్యాంకర్లను వినియోగించు కోవాలన్నారు. మిషన్ భగీరథ, పంచాయితీ రాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని, పైప్ లైన్లు డ్యామేజ్ కాకుండా చర్యలు తీసుకోవాలని, నీరువృధా కాకుండా చూసుకోవాలన్నారు. ఈ సందర్భంగా జీపీల వారీగా ఎక్కడెక్కడ విద్యుత్ అసౌకర్యం, భగీరథ నీటి సమస్యలు ఉన్నాయో అడిగి తెలుసుకొని సమస్య ఉన్న చోట నీటి సరఫరా ట్యాంకర్లతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. పైప్ లైన్ డ్యామేజ్ అయితే వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని, సీసీ రోడ్లు వలన పైప్‌లైన్లు డ్యామేజ్ అయినా వాటికి సంబంధించి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. పైప్‌లైన్లు పగిలి తాగునీరు కలుషితం కాకుండా వెంటనే మరమ్మతులు ప్రారంభించాలని ఆదేశించారు. అలాగే ఇంటిగ్రేటెడ్, పంచాయతీ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను వారి ప్రోగ్రెస్‌ను కలెక్టర్‌కు తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో ఈ ఈ చంద్రమోహన్ ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ, ఏఈ తదితరులు పాల్గొన్నారు.

### అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూంలు

# ఇండ్లు మంజూరు చేయాలి



రామకృష్ణాపూర్, మే 16 (ప్రభాత సమాచారం)
రామకృష్ణాపూర్ పట్టణంలోని నిర్మించిన డబుల్ బెడ రూం ఇండ్లను అర్హులైన పేదలను లబ్దిదారులుగా గుర్తించి వారికి మాత్రమే అందించాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.గురువారం మందమర్రి మండల తహసిల్దార్‌కు బీఆర్ఎస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. డబుల్ బెడ్రూం ఇండ్ల కొరకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకొని వాళ్లకు ఏ ప్రతిపాదికన వారికి ఇండ్లను ఈ ప్రభుత్వం కేటాయిస్తుందని బీఆర్ఎస్ నాయకులు కుమార్ ప్రశ్నించారు. ఎన్నో ఏళ్లుగా గూడులేక పేదలు ఇబ్బందులు పడుతుంటే ఇళ్లు ఉన్నవారి,గత ప్రభుత్వం నుండి ఇంటి పట్టాలు పొందిన వారికి ఇళ్లను కేటాయించడం సరైందికాదన్నారు.కాంగ్రెస్ నాయకులు వారి స్వలాభం కొరకు అర్హులు కాని వారికి పేర్లను చేర్చారని వారి పేర్లను జాబితాలో నుంచి వెంటనే తొలగించాలని అలాగే డబుల్ బెడ్రూం ఇండ్ల కేటాయింపు లో ప్రజల నుండి వచ్చిన అభ్యంతరాలను,కొత్తగా అర్జీలను పరిశీలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు పోగుల మల్లయ్య,రేవెల్లి ఓదెలు,గడ్డం రాజు,రామిడి లక్ష్మీకాంత్, కిరణ్, చంద్రమౌళి, వెంకటేష్ పాల్గొన్నారు.

### సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎస్‌హెచ్‌వో

బెల్లంపల్లి, మే 16 (ప్రభాత సమాచారం)
బెల్లంపల్లి పట్టణం బెల్లంపల్లి బస్తీలో మస్జిద్-ఎ-తాజ్ ఉల్ వరలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఒకట టౌన్ ఎస్‌హెచ్‌ఓ దేవయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇమాం హజ్రత్ అష్రఫ్ రజా, 19 వ వార్డు ఇంచార్జ్ ఆసిఫ్, ఎన్ఎస్‌యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యూనస్, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి షానవాజ్, నాయకులు తాజ్, ఉస్మాన్, ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.



# భూ సమస్యల పరిష్కారం కోసంమే భూభారతి

- జూన్ 2 నుంచి నిర్వహించనున్న రెవెన్యూ సదస్సులకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి
- తహసీల్దార్లతో సమీక్షా సమావేశంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





లక్సెట్టిపేట, మే 16 (ప్రభాత సమాచారం)
భూసమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంలో దరఖాస్తులను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం లక్సెట్టిపేట, దండేపల్లి మండల తహశీల్దార్ కార్యాలయాల్లో భూభారతి, నూతన ఆహార భద్రత కార్డుల ప్రక్రియను తహశీల్దార్లు దిలీప్ కుమార్, సంధ్యారాణిలతో కలిసి వేరు వేరుగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 2వ తేదీ నుండి నిర్వహించనున్న రెవెన్యూ సదస్సులకు సంబంధించి రిజిస్టర్లు, రికార్డులు, పూర్తి స్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. నూతన చట్టంలో రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం కల్పించడం జరిగిందని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసేందుకు ముందు భూముల వివరాలు పూర్తి స్థాయిలో సర్వే చేసి, మ్యాప్ తయారు చేయడం జరుగుతుందని, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని, వారసత్వంగా వచ్చిన భూములకు విరాసత్ చేసే ముందు నిర్ణీత కాలంలో సమగ్ర విచారణ చేయడం, సంబంధిత వారసులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తుతో పాటు రిజిస్టర్డ్ దస్తావేజులు, రెవెన్యూ రికార్డులు జతపరిచినట్లయితే పరిష్కరించేందుకు మరింత అవకాశం ఉంటుందని తెలిపారు. అర్హత గల నిరుపేదలకు ఆహార భద్రత కార్డులు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మండలంలోని జెండావెంకటాపూర్, బలరావుపేట గ్రామాలలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల అదనపు బోనస్ అందించడం జరుగుతుందని, వరి ధాన్యం విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా త్రాగునీరు, నీడ, ఓ.ఆర్.ఎస్. సౌకర్యాలు కల్పించడంతోపాటు అవసరమైన గోనె సంచులు, టార్పాలిన్లను సమకూ ర్చడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు తరలించడం జరుగు తుందని తెలిపారు. ధాన్యం తరలింపు ప్రక్రియను వేగవంతం చేయాలని, అవసరమైన కొనుగోలు కేంద్రాలలో హమాలీలను సమీప కొనుగోలు కేంద్రాల నుండి సర్దుబాటు చేసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రా లలో ధాన్యం విక్రయించిన రైతులకు రశీదు జారీ చేయాలని, రైతులు, ధాన్యం వివరాలను ట్యాబ్లో నమోదు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# గ్రామ సమస్య పరిష్కారానికి మంత్రి హామీ

## డీసీసీ అధ్యక్షుడు శ్రీహరి రావు విజ్ఞప్తిని విన్నమంత్రులు



నిర్మల్, మే 16 (ప్రభాత సమాచారం) లక్ష్మణచందా మండలంలోని కంజర్ గ్రామంను రెవెన్యూ రికార్డుల్లో నుంచి తొలగించడం వల్ల ప్రజలు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని దీనికి పరిష్కారం చూపాలని డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి విన్నవించగా సమస్య పరిష్కారానికి మంత్రులు హామీ ఇచ్చారు. కుంటాల మండల కేంద్రంలో నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన సదస్సులో పాల్గొన్న మంత్రులకు కంజర్ గ్రామస్తుల ఆవేదనను డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావు విన్నవించారు. గ్రామం రెవిన్యూ రికార్డుల్లో లేకపోవడం వల్ల భూముల క్రయవిక్రయాలు జరగకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని బ్యాంకుల్లో రుణాలు రావడం లేదని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ సమస్యకు పరిష్కారం చూపలేదని తమ ప్రభుత్వం పరిష్కారం చూపాలని మంత్రికి విన్నవించగా ఈ విషయం తన దృష్టికి వచ్చిందని మూడు రోజుల్లో సమస్యకు పరిష్కారం చూపేందుకు ఓ కమిటీని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌ను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. మూడు రోజుల్లో కంజర్ గ్రామాన్ని రెవెన్యూ రికార్డుల్లో చేర్చే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని మంత్రి హామీ ఇచ్చారు.



## బాధిత కుటుంబానికి ఎల్ఓసీ అందజేత

నిర్మల్, మే 16 (ప్రభాత సమాచారం) నిర్మల్ పట్టణం గాంధీనగర్‌కు చెందిన మామిడాల అన్నపూర్ణకు నిమ్స్ ఆసుపత్రిలో మెరుగైన చికిత్స నిమిత్తం ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి రూ.1.50, లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కును మంజూరు చేయించారు. ఈ మేరకు బీజేపీ నాయకులు లబ్ధిదారుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఇందులో బీజేపీ నాయకులు మహమ్మద్ జమాల్, పట్టణాధ్యక్షులు కార్తీక్, సుంకరి సాయి, జిల్లా అధ్యక్షులు అర్జున్, శ్రావణ్‌లు పాల్గొన్నారు.

## ఆర్టీసీలో మర్యాద దినోత్సవం



నిర్మల్, మే 16 (ప్రభాత సమాచారం) నిర్మల్ ఆర్టీసీ డిఎం పండరీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్మల్ బస్టాండ్ లో మర్యాద దినోత్సవాన్ని జరుపుకున్నారు. నిర్మల్ బస్టాండ్ నుండి వివిధ ప్రాంతాలకు వెళ్తున్న ప్రయాణికులకు పుష్పాలు అందించి ప్రయాణం సాఫీగా సాగిపోవాలని ఆర్టీసీ పథకాలను ప్రతి ఒక్కరు చదివించుకోవాలని మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీకి ఆదరణ పెరిగిందని ప్రయాణికులకు వివరించారు. కార్యక్రమంలో సిఐ రాజశేఖర్ ఆర్టీసీ సిబ్బంది ఏఆర్ రెడ్డి రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన




బెల్లంపల్లి, మే 16 (ప్రభాత సమాచారం) ప్రపంచ రక్తపోటు దినోత్సవం సందర్భంగా శాంతిఖని మైన్ వద్ద మెడికల్ సూపరిండెంట్ స్పెషలిస్ట్ లోకనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం రక్తపోటు, వేసవి జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అధిక రక్తపోటుకు గురికాకుండా తగు జాగ్రత్త తీసుకోవాలని సమగ్రంగా గురించారు. ఈ కార్యక్రమంలో సంజయ్ కుమార్ సిన్హా, గని మేనేజర్, పిట్ సెక్రటరీ దాసరి తిరుపతి గౌడ్, అధికారులు, కాంట్రాక్ట్ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## తీరిన మంచినీటి సమస్య

తాండూర్, మే 16 (ప్రభాత సమాచారం) కిష్టంపేట గ్రామపంచాయతీ పరిధిలోని కాలనీలో కొన్ని రోజులు నెలకొన్న మంచినీటి సమస్య తీరింది. మంచినీటి సమస్యను పరిష్కరించాలని కిష్టంపేట కోర్ కమిటీ సభ్యులు షేక్ మోయిన్ అలీ, కామిని శ్రీనివాస్, మల్లేష్, గట్టయ్య ఎమ్మెల్యే వినోద్ దృష్టికి తీసుకెళ్లారు. కాలనీ వాసుల సమస్యలను విన్న ఎమ్మెల్యే స్పందించి రూ.2లక్షలతో చేతి పంపు వేయించారు. దీంతో ఎస్సీ కాలనీ తాగునీటి సమస్య తీరింది. ఈ సందర్భంగా కాలనీవాసులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



ముథోల్, మే 16 (ప్రభాత సమాచారం) ప్రభుత్వ పాఠశాలలోని ప్రవేశపెట్టిన బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ముథోల్ మండల విద్యాధికారి గోపిడి రమణారెడ్డి అన్నారు. శుక్రవారం రోజు మండలంలోని ఆష్ట గ్రామంలో మనబడి మన బాధ్యత అనే ఉద్దేశంతో గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడి బయట ఉన్న పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సూచించారు. ప్రభుత్వము ప్రభుత్వ పాఠశాలలో వసతులతో పాటు వనరులు సమకూరుస్తుందని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి విద్యార్థులు మానసికంగా విజ్ఞానంగా పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. ప్రతి విద్యార్థి చదువు పట్ల ఆసక్తి చూపి సమాజానికి మార్గదర్శకంగా మారాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సాయి రెడ్డి, బుచ్చన్న గారి భాస్కర్ రెడ్డి, అన్నల రాజారెడ్డి, అంగన్వాడి టీచర్లు దమయంతి,సంగీత,విద్య కమిటీ చైర్మన్‌లు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పనిచేసే కార్యకర్తలకు బీజేపీ పార్టీలో గుర్తింపు

నిర్మల్, మే 16 (ప్రభాత సమాచారం) పార్టీ కోసం కష్టపడి పని చేసే కార్యకర్తలకు ఏదో ఒక సందర్భంలో పార్టీ గుర్తింపు ఇస్తుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్ అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో పట్టణ నూతన కమిటీ ఎన్నికైన సభ్యులను సన్మానం చేసి మాట్లాడారు. నిర్మల్ పట్టణం జిల్లా కేంద్రం కావడంతో ప్రభుత్వ పథకాలను ప్రజల తీసుకెళ్లి మోదీ నాయకత్వంపై ప్రజల్లో చైతన్యం తేవాలని కార్యవర్గానికి సూచించారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులకు సన్మానం చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నికైన కొండ శ్రావణ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు ఒడిసెల అర్జున్, జిల్లాలోని మండల అధ్యక్షులు సాయినాథ్, శ్రీనివాస్, నవీన్, బీజేపీ సీనియర్ నాయకులు తలోడ్ శ్రీనివాస్, యోగేష్ , రాహుల్ తదితరులు పాల్గొన్నారు.





## పీఆర్పీ అమలు కోసం కార్యాచరణకు సిద్ధం

### పీఆర్పీ అమలుపై జరుగుతున్న జాప్యంతో అధికారుల్లో తీవ్ర అసంతృప్తి

మందమర్రి, మే 16 (ప్రభాత సమాచారం) సింగరేణి ఉత్పత్తిలో రక్షణకు ఎంతో శ్రమించి, సమయాభావం లేకుండా పని చేస్తున్న అధికారులకు క్రమం తప్పకుండా రావాల్సిన పీఆర్పీని ఇవ్వకపోవడంతో అధికారులందరూ తదుపరి కార్యాచరణకు సిద్ధం కావాలని సీఎంఓఏఐ సింగరేణి బ్రాంచ్ కార్యదర్శి పి నరసింహులు, ఉపాధ్యక్షుడు పి శ్రీనివాస్, రామగుండం 1 ఏరియా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌లు పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలో సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు రమేష్, బెల్లంపల్లి ఏరియా అధ్యక్షుడు ఎం నరేందర్‌ల ఆధ్వర్యంలో సిఎంఓఏఐ అత్యవసర సమావేశం నిర్వహించగా, ఈ సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సమావేశంలో 2022-23 పిఆర్పి గురించి చర్చించి, చాలా కాలం నుండి పెండింగ్లో ఉన్న పిఆర్పి ఇప్పటికీ ప్రభుత్వం నుండి అనుమతి రాకపోవడంలో జరుగుతున్న జాప్యంతో అధికారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నరసింహులు, శ్రీనివాస్‌లు మాట్లాడుతూ... పీఆర్పీ అమలుపై జరుగుతున్న జాప్యంతో అధికారులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, అసలు పిఆర్పి ఇస్తారా, ఇవ్వరా, అనే సందిగ్ధంలో అధికారులు ఉన్నారన్నారు. పీఆర్పీ అనేది అధికారుల జీవితంలో భాగమైన, దీన్ని ఇంతవరకు ఇవ్వకపోవడం సరైనది కాదని తెలిపారు. సింగరేణి అధికారులకు రావాల్సిన పిఆర్పి గురించి ఇదివరకే దాదాపు 24 సార్లు సంబంధిత అధికారులను కలిసిన, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి అసెంబ్లీ సమావేశంలో సైతం పీఆర్పీ విషయం గురించి మాట్లాడిన, ఇప్పటికీ పిఆర్పి ప్రక్రియ ముందుకు పోవడం లేదని గుర్తు చేశారు. పిఆర్పి అమల్లో జరుగుతున్న జాప్యానికి అసహనం వ్యక్తం చేస్తూ, వివిధ కార్యాచరణలు చేపట్టాలని, దీనికి సంబంధించిన ప్రణాళికలు సిద్ధం చేయాలని సమావేశంల్లో తీర్మానించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సిఎంఓఏఐ ఏరియా ఉపాధ్యక్షుడు నాగవర్ధన్, జాయింట్ కార్యదర్శి ఆర్ నరేష్, రవి, సంతోష్, బెల్లంపల్లి ఏరియా కార్యదర్శి వీరన్న, సభ్యులు, సింగరేణి అధికారులు పాల్గొన్నారు.

## రజతోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన ఏసీపీ



మందమర్రి, మే 16 (ప్రభాత సమాచారం) మందమర్రి పట్టణంలోని పాలచెట్టు పంచముఖి హనుమాన్ దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన జరిగి 25 వసంతాలు పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న రజతోత్సవ వేడుకలు, బందోబస్తు ఏర్పాట్లను శుక్రవారం బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఏసిపి రవికుమార్ మాట్లాడుతూ మే 17 నుండి 22 వరకు నిర్వహించే రజతోత్సవ వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందికి నిర్వాహకులకు పలు సూచనలు సలహాలు అందజేశారు. ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. మే 17 నుండి మే 22 వరకు ఆరు రోజులపాటు దేవాలయ 25 సంవత్సరాల రజతోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని, ఈ ఉత్సవాల్లో భక్తులందరూ పాల్గొని, స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. సరిగ్గా 25 సంవత్సరాల క్రితం పట్టణంలో పాలచెట్టు సమీపంలో శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి వేద మంత్రోచ్చారణలతో ఆలయ ప్రతిష్ట నిర్వహించడం జరిగిందని, విగ్రహ ప్రతిష్ట జరిగి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా అత్యంత వైభవంగా రజితోత్సవ వేడుకలను జరగనున్నాయని తెలిపారు. ఈ ఉత్సవాలకు చిన్న జీయర్ స్వామి, అహోబిల రామానుజ జీయర్ స్వామి, దేవనాథ రామానుజ జీయర్ స్వామిలు విచ్చేసి, ముగ్గురు యతీశ్వరుల పర్యవేక్షణలో రజతోత్సవాలు వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. పట్టణ ప్రజలు, భక్తులు ఈ ఉత్సవాల్లో అధిక సంఖ్యలో పాల్గొని, తీర్థ ప్రసాదాలు స్వీకరించి, భగవంతుని అనుగ్రహానికి పాత్రులు కాగలరని తెలిపారు. ఆరు రోజులపాటు ప్రతిరోజు ప్రత్యేక పూజలు ఉంటాయని, చివరి రోజైనా మే 22న హనుమాన్ జయంతి సందర్భంగా మహా కుంభ సంప్రోక్షణ, సీతారాముల కల్యాణం మహోత్సవం, తీర్థ ప్రసాద గోష్టి ఉంటాయని, భక్తులందరూ హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఐ రాజశేఖర్, అర్చకులు గోవర్ధనగిరి అనంత చార్యులు, కృష్ణ చైతన్య ఆచార్య, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రశ్నిస్తే కేసులు పెడుతారా..?

**బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**



**నేరడిగొండ, మే 16 (ప్రభాత సమాచారం)**

టీజీపీఎస్సీ వెల్లడించిన గ్రూప్-1 ఫలితాలపై నిరుద్యోగుల పక్షాన ప్రశ్నించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై అట్రాసిటీ కేసు నమోదు చేయడం, ప్రశ్నించే వారిపై కేసులు పెట్టడం ఇదెక్కడి న్యాయమని బోథ్ ఎమ్మెల్యేజాదవ్ అనిల్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ప్రెస్‌మీట్‌లో మాట్లాడారు. కొంతమంది కి గ్రూప్-1 పరీక్షల్లో సీక్వెన్స్‌గా ఎక్కువ మా ర్కులు రావడం, అందులో రాములు నాయక్ కోడలికి టాప్ ర్యాంకు రావడం పై అనుమానం వ్యక్తం చేయడం తప్పెలా అవుతుందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ ప్రశ్నించే హక్కు ఉంద న్నారు. ఇది రాములు నాయక్ పెట్టిన కేసు కాదని, నెల ముందు పాడికౌశిక్‌రెడ్డి ప్రెస్‌మీట్‌లో మాట్లాడితే ఇప్పుడు కేసు నమోదు చేయడంపై కాంగ్రెస్ పెద్దలు కావాలని చేశా రని అనుమానం నెలకొన్నదన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావ్, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలపై కాంగ్రెస్ ప్రభుత్వం కేసులు పెట్టి భయపెట్టాలని చూస్తున్నదన్నారు. గతంలో సీఎం రేవం త్‌రెడ్డి ప్రతిపక్షం బలంగా ఉంటేనే ప్రభుత్వం మంచిగా నడు స్తదన్నారని, మేము ప్రతిపక్ష పార్టీగా బలంగా మాట్లాడితే కేసులు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. అలా అనుకుంటే ముందుగా సీఎంపైనే అట్రాసిటీ కేసు నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. ఎందుకంటే 17 మంది గిరిజన విద్యా ర్థులపై చదువుల కోసం అమెరికా వెళ్లి స్కాలర్‌షిప్ అందక రోడ్డుపై తిరుగుతున్నారని అన్నారు. ఈ విషయంలో అసెం బ్లీలో కూడా తాను ప్రస్తావించినట్లు కానీ ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు ఎలాంటి స్పందన లేదన్నారు. గిరిజన విద్యా ర్థులకు కనీసం కూలీ పనులు కూడా దొరకడం లేదని తమకు తరచూ ఫోన్ చేస్తున్నారని తెలిపారు. ఇప్పటి వరకు ప్రభుత్వం గిరిజన మంత్రి పదవి ఇవ్వకుండా జాప్యం చేయ డంపై గిరిజనులపై ప్రభుత్వం ఎంత పక్షపాతంగా వ్యవహ రిస్తోందో అర్థమవుతుందన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ దళిత అధ్య క్షుడిని చేయాలన్న ముఖ్యమంత్రి అన్న వ్యాఖ్యలకు, ముం దుగా మీ పార్టీలో ఉన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమా ర్కను ముఖ్యమంత్రి చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికైనా గమనించి ప్రశ్నించే ప్రతి ఒక్కరిపై కేసులు నమోదు చేయడం మానుకోవాలన్నారు.

## కమ్యూనిటీ మీడియేషన్‌లో కేసులు పరిష్కరించుకోవాలి

**ఆసిఫాబాద్, మే 16 (ప్రభాత సమాచారం)**

కమ్యూనిటీ మీడియేషన్ ద్వారా తమ కేసులను పరి ష్కరించుకోవాలని జిల్లా జడ్జి ఎంవీ రమేష్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో కమ్యూనిటీ మీడి యేషన్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడారు. వచ్చే నెల 14వ జరిగే జాతీయ లోక్ అదాలత్ వచ్చే అన్ని రకాల కేసులను కమ్యూనిటీ మీడియేషన్ ద్వారా పరిష్కరించు కునే విధంగా బాధితులకు అవగాహన కల్పించాలన్నారు.

## తప్పిపోయిన బాలుడిని తల్లికి అప్పగించిన అధికారులు

**ఆసిఫాబాద్, మే 16 (ప్రభాత సమాచారం)**

తప్పిపోయిన 14ఏళ్ల బాలుడిని బాల రక్ష భవన్ అధి కారులు శుక్రవారం బాలుడిని తల్లికి అప్పగించారు. మే 9న సికింద్రాబాద్ నుండి తప్పిపోయి దక్షిణ ఎక్స్ప్రె స్ రైలులో కాగజ్నగర్ రైల్వే పోలీసులకు పట్టుబడ్డాడు. బాలుడిని రైల్వే పోలీసులు అదేరోజు బాల రక్ష భవన్ సిబ్బందికి అప్పగించారు. అనంతరం బాలుడికి కౌన్సి లింగ్ నిర్వహించి ధైర్యం చెప్పి ఆంధ్రప్ర దేశ్ రాష్ట్రం లోని పలనాడు జిల్లాకు చెందిన వాడిగా గుర్తించి.. వివరాలను సేకరించి సురక్షితంగా బాలుడిని తల్లికి అప్పగించినట్లు డీసీపీవో మహేష్ తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులను తొలగించాలి

**బోథ్, మే 16 (ప్రభాత సమాచారం)**

సొనాల మండలానికి కేటాయించిన ఇందిరమ్మ ఇళ్ల జాబితా కేటాయింపులో జాప్యం చేస్తున్న కమిటీ సభ్యు లను వెంటనే తొలగించాలని యువ శక్తి యూత్ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులే పూర్తి స్థాయి జాబితా తయారు చేసి అర్హులకు న్యాయం చేయాలని కోరారు. ఇప్పటికే పలు మార్లు జాబితాలో పేర్లు మా రాయని పేర్కొన్నారు. కమిటీ సభ్యులు ఎవరికి ఇష్టం వచ్చిన వారి పేర్లు జాబితాలో ఎక్కిస్తున్నారని ఆరోపిం చారు. సొనాలలోని ఇందిరమ్మ కమిటీ రద్దు చేయా లని, అర్హులకే ఇండ్లు కేటాయించాలని కోరారు.

## అద్దె బస్సు డ్రైవర్ల నిరసన.. శిక్షణకు పంపించాలని డిమాండ్

**ఆదిలాబాద్, మే 16 (ప్రభాత సమాచారం)**



ఆర్టీసీలో అద్దెబస్సు డ్రైవర్ల పోస్టులకు తమను ఎంపిక చేసి శిక్ష ణకు పంపించకుండా రెండు నెలలుగా ఇబ్బంది పెట్టడం పై శుక్రవారం ఆర్టీసీ రిజియన్ వ్యాప్తంగా డ్రైవర్లు ఆర్ఎం కా ర్యాలయానికి చేరుకొని నిరసన తెలిపారు. అంతకు ముందు ఆర్ఎంను కలిసి సమస్యను విన్నవించారు. ఈ సందర్భంగా డ్రైవర్ సతీశ్ మాట్లాడుతూ మార్చి నెలలో ఎంప్లాయిమెంట్ కా ర్యాలయం నుంచి తమకు ఆర్టీసీలో హైర్ బస్సు డ్రైవర్ల భర్తీకి కాల్ వచ్చిందన్నారు. తాము ఇంటర్వ్యూలు, డ్రైవింగ్ టెస్టులో ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. మార్చి 18న హకీం పేటలో ట్రైనింగ్ ఉంటుందని సిద్ధంగా ఉండాలని ఎంపికైన 70 మం దికి తెలియజేశారన్నారు. ట్రైనింగ్‌కు పిలుస్తారేమోనని రెండు నెలలుగా ఖాళీగా ఉంటున్నామని, దీంతో ఆర్థికంగా ఇబ్బందు లు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై క లెక్టర్‌కు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు.

# ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే పీడీ యాక్ట్




- మున్సిపల్ భూమిని కబ్జా చేసి ఇద్దరిపై కేసు నమోదు
- కేసు ఒకరి అరెస్ట్, పరారీలో మరొకరు
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ జీవన్ రెడ్డి
- ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చర్యలు తప్పవు..

**ఆదిలాబాద్, మే 16 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లా ఎస్పీగా అఖిల్ మహాజన్ బాధ్యతలు స్వీక రించినప్పటి నుండి అసాంఘిక కార్యకలాపాలను రూపుమాపే దిశగా ఆక్రమణ దారులను అడ్డుకునే దిశగా కృషి చేస్తు న్నారు. ఈ నేపథ్యంలో ఆదిలాబాద్‌లోని మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించి రిజిస్ట్రేషన్ చేసుకున్న ఇద్దరు వ్యక్తులపై పోలీసులు కేసులు నమోదు చేసి, ఒకరిని అరెస్టు చేయడం జరిగింది. ఈ మేరకు డీఎస్పీ జీవన్ రెడ్డి శుక్రవారం ఒకటవ టౌన్ పోలీస్ స్టేషన్‌లో వివరాలు వెల్లడించారు. ఆదిలాబాద్‌కు చెందిన ఏ-2 అక్రమ్ భుక్తాపూర్ కాలనీలోని మున్సిపాలిటీ ఖాళీ స్థలా న్ని ఆక్రమించాలని దురుద్దేశంతో తన బంధువైన సయ్యద్ షాబుద్దీన్ పేరిట అక్రమ దస్తావేజులు సృష్టించి మున్సిపాలిటీ ద్వారా 35 సంవత్సరములుగా నివసిస్తున్నాను అంటూ అక్రమ పద్ధతిలో హౌస్ నంబర్‌ను తీసుకొని రిజిస్ట్రేషన్ ఆఫీస్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకోవడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ రాజు అతనిపై ఫిర్యాదు చేయగా, వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో అక్రమ్, సయ్యద్ షాబుద్దీన్‌లపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. కోట్ల విలువ చేసే మున్సిపల్ భూమిని సదరు వ్యక్తులు కాజేయడంలో, మున్సిపాలిటీ సిబ్బంది పాత్రపై పూర్తి దర్యాప్తు కొనసాగుతుందని, ఒకవేళ మున్సిపాలిటీ సిబ్బంది పాత్ర తేలినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడ తాయని తెలియజేశారు. నిందితుల్లో షాబుద్దీన్‌ను అరెస్ట్ చేయగా, అక్రమ్ పరారీలో ఉన్నట్లు డీఎస్పీ తెలిపారు. ప్రభు త్వ, మున్సిపాలిటీ భూములను కబ్జా చేయాలని ఆక్రమిం చాలని అక్రమ పద్ధతులలో రిజిస్ట్రేషన్ చేయించుకునే వారి పై ఖబర్దార్ అంటూ డీఎస్పీ జీవన్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో ఆదిలాబాద్ వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ సునీల్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## అక్రమ కేసులకు భయపడం

**ఎస్టీ జాబితా నుంచి లంబాడాలను తొలగించే వరకు ఉద్యమం కొనసాగిస్తాం**

**తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్**

**బోథ్, మే 16 (ప్రభాత సమాచారం)**

అక్రమ కేసులు బనాయించినంత మాత్రాన భయపడేది లేదని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్ అన్నా రు. శుక్రవారం బోథ్ కోర్టు ప్రాంగణం లో తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గణేష్ మాట్లాడారు. ఎస్టీ జాబితా నుంచి లంబాడాలను తొలగించాలని చేస్తున్న ఉద్యమ సమయంలో తుడుం దెబ్బ నాయకులపై అక్ర మ కేసులు బనాయించారని పేర్కొన్నారు. అప్పటి ప్రభు త్వం పెట్టిన అక్రమ కేసులకు శుక్రవారం జుడిషియల్ కోర్టు బోథ్ యందు హాజరైనట్లు తెలి పారు. ఎన్ని కేసు లు పెట్టిన ఎస్టీ జాబితా నుండి లంబాడాలను తొల గించేంత వరకు ఉద్యమం కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు కోడప నగేష్, జిల్లా నాయకులు భోజన్న, భూమన్న ఐటిడిఏ మాజీ డైరెక్టర్ భూమన్న, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయ కులు స్వామి, తుడుం దెబ్బ నాయకులు పాల్గొన్నారు.

## పత్తి విత్తనాల కొనుగోళ్లలో జాగ్రత్తలు పాటించాలి

**ఎరువులు, పురుగు మందులు గడ్డి మందుల రసీదులను భద్రతపరుచుకోవాలి**

**సిరికొండ, మే 16 (ప్రభాత సమాచారం)**

రైతులు పత్తి విత్తనాల కొనుగోళ్లలో జాగ్రత్తలు పా టించాలని వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్త డాక్టర్ అనిత అన్నారు. మండలంలోని రాయిగూడ గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం వ్యవసాయ కళాశాల ఆదిలాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఆమె మా ట్లాడుతూ వ్యవసాయంలో అవసరం మేరకు రసాయన మందులను వినియోగించడం ఎరువులు పురుగు మం దులు గడ్డి మందుల రసీదులను భద్రతపరుచుకోవాలని సూచించారు సాగునీటి ఆదా చేయడం పంట మార్పిడి పద్ధతి పాటించడం చెట్లను పెంచడం పర్యావరణాన్ని కాపాడండి అన్నారు. ఈ కార్యక్రమ ముగింపు సమయంలో రైతు వేదిక ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ మృత్తిక శాస్త్రం వ్యవసాయ సురేష్, వ్యవసాయ కళాశాల శాస్త్రవే త్తలు మండల వ్యవసాయ అధికారులు మాజీ సర్పంచ్ జుగ్నక్ లక్ష్మి బాయి కృష్ణ గ్రామ పటేల్ గ్రామ రైతులు మహిళలు ఏఈఓ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలు జరగకుండా పకడ్బందీ ఏర్పాట్లు

**కోటపల్లి, మే 16 (ప్రభాత సమాచారం)**



కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతి పుష్కరాల సందర్భంగా 63వ జాతీయ రహదారి గుండా ప్రయాణించే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగ కుండా, రోడ్డు ప్రమాదాలకు గురి కాకుండా భద్రత ఏర్పాట్లు పూర్తి చేశామని మంచిర్యాల డీసీపీ భాస్కర్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని పారుపెల్లి వద్ద 63వ నెంబరు జాతీయ రహ దారిపై పోలీసు బందోబస్తు ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ప్రధాన కూడళ్లలో, రిజర్వు ఫారెస్టు సమీపం లో బ్లూకోర్ట్, పోలీసు పెట్రోకార్లు సిబ్బంది మూడు విడతలుగా 24 గంటల పాటు విధులు నిర్వ ర్తిస్తున్నట్లు తెలిపారు. అనంతరం తెలంగాణ-మహారాష్ట్ర అంతర్ రాష్ట్ర చెక్‌పోస్టును ఆయన తనిఖీ చేశారు. రానున్న బక్రీద్ సందర్భంగా అక్రమంగా పశువుల రవాణా చేస్తే ఉపేక్షించేది లేద న్నారు. చెక్‌పోస్టు వద్ద నిరంతరం నిఘా పెట్టాలని అక్కడి సిబ్బందికి సూచించారు. అలాగే మహా రాష్ట్ర నుంచి తెలంగాణకు ధాన్యం రాకుండా చూడాలని, కొనుగోలు కేంద్రాల్లో ఎవరైనా విక్రయిస్తే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఆయన వెంట జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్, చెన్నూరు రూరల్ సీఐ సుధాకర్, ఎస్ఐ రాజేందర్ పాల్గొన్నారు.







# దేశానికే రోల్ మోడల్ ‘భూభారతి’

- భూ భారతితో రైతుల కష్టాలు తీరుస్తాం
- ఆగస్టు నుంచి భూ సమస్యలకు చెల్లు
- ప్రభుత్వ పథకాలు నిరంతర ప్రక్రియ
- ధరణితో పాతాళానికి రైతులు
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి
- బీఆర్ఎస్ నిర్లక్ష్యంతోనే భూ సమస్యలు : మంత్రి సీతక్క
- పెంచికల్‌పేట్, కుంటాలలో అవగాహన సదస్సులు



**ముథోల్, మే 16 (ప్రభాత సమాచారం)**

రైతుల భూసమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. నిర్మల్ జిల్లా కుంటాల మండల కేంద్రంలోని మున్నూరుకాపు సంఘ హాలులో శుక్రవారం నిర్వహించిన భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులో మంత్రి డి. అనసూయ (సీతక్క), సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్, కలెక్టర్ అభిలాష అభినవ్, శాసన సభ్యులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజల భూసమస్యలు తొలగించేందుకు భూభారతి చట్టం ప్రభావవంతంగా అమలవుతుందన్నారు. రెవెన్యూ సేవలను పారదర్శకంగా, వేగంగా అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. భూములకు సంబంధించి వాస్తవిక డేటాతో పత్రాలు ఇవ్వడం వల్ల భవిష్యత్తులో వివాదాలు తలెత్తే అవకాశం ఉండదన్నారు. జూన్ 2వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా భూభారతి చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయనున్నట్టు తెలిపారు. భూభారతిలో అప్పీల్ వ్యవస్థను క్రమబద్ధీకరించినట్లు పేర్కొన్నారు. భూ యజమానులకు భూ మ్యాపులను పట్టాదారు పాస్ బుక్‌లో ముద్రించి అందించనున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా భూ పరిమితుల గుర్తింపునకు రాష్ట్ర వ్యాప్తంగా 6 వేల మంది లైసెన్స్ పొందిన సర్వేయర్లను నియమిస్తున్నట్లు తెలిపారు. అలాగే త్వరలో గ్రామ రెవెన్యూ అధికారులను నియమించనున్నట్టు వెల్లడించారు. అర్హులైన పోడు భూముల రైతులకు పట్టాలు, సొంత ఇల్లు లేనివారికి ఇందిరమ్మ ఇళ్లను కేటాయించనున్నట్టు పేర్కొన్నారు. మొదటి విడతగా ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్లు కేటాయించామని, నాలుగు విడతల్లో ఇళ్లు మంజూరు చేస్తామన్నారు.

మంత్రి సీతక్క మాట్లాడుతూ, భూమికి మించిన ఆస్తి మనిషికి లేదన్నారు. అంబేడ్కర్ జయంతి రోజున ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం రైతులకు వరంగా నిలుస్తుందన్నారు. నిజమైన భూ యజమానులకు న్యాయం జరిగేలా చట్టం ఉందన్నారు. సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ, రైతుల భూసమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం కీలకం అన్నారు. పలు రాష్ట్రాల చట్టాలను అధ్యయనం చేసి, నిపుణుల సలహాలు తీసుకున్న తర్వాతనే ఈ చట్టాన్ని రూపొందించామన్నారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, కుంటాల మండలాన్ని పైలట్ మండలంగా ఎంపిక చేసి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించామన్నారు. ఇప్పటికే అనేక దరఖాస్తులు పరిశీలించి పరిష్కరించామని తెలిపారు. ఈ సందర్భంగా పరిష్కరించిన భూదరఖాస్తులకు సంబంధించి పత్రాలను మంత్రులు, అధికారులు పంపిణీ చేశారు. అలాగే కడెం మండలంలోని పునరావాసిత గ్రామాలైన రాంపూర్, మైసంపేట్ వాసులకు యాజమాన్య హక్కు పత్రాలు అందజేశారు. ఈ సదస్సులో ఎమ్మెల్యేలు పవర్ రామారావు పటేల్, వెడ్మ బొజ్జు పటేల్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు ఆనంద్ రావు పటేల్, భీమ్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సయ్యద్ అర్జుమంద్ అలీ, అదనపు కలెక్టర్లు పైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవోలు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి, తహసీల్దార్లు, మహిళలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

**మంత్రులకు ఘన స్వాగతం...**

నిర్మల్ జిల్లా కుంటాల మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన భూభారతి కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్కకు భైంసాలో హెలిప్యాడ్ వద్ద జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల, డిసిసి అధ్యక్షుడు శ్రీహరి రావు, మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి, కాంగ్రెస్ శ్రేణులు జిల్లా అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంత్రులకు పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం భూభారతి కార్యక్రమంలో పాల్గొ నేందుకు కుంటాల మండల కేంద్రానికి బయలుదేరి వెళ్లారు.





## జూన్ 2 నుండి గ్రామాలకు రెవెన్యూ అధికారులు

**బెజ్జూర్, మే 16 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని, జూన్ 2 నుంచి గ్రామాలకు రెవెన్యూ అధికారులే ,వచ్చి దరఖాస్తులు స్వీకరిస్తారని, రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికలపేట మండల కేంద్రంలో భూభారతి అవగాహన సదస్సులో జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్కతో కలిసి, ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అద్భుతంగా భూభారతి తెచ్చామని జూన్ 2 నుండి గ్రామాల్లో రెవెన్యూ యంత్రాంగమే పర్యటించి దరఖాస్తులు స్వీకరిస్తుందన్నారు. రెవెన్యూ అధికారులు ఇబ్బంది పెడితే ఉపేక్షించేది లేదన్నారు రాష్ట్రంలో6000 మంది సర్వేర్లనుఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సాదా బైనామాలు శాశ్వత పరిష్కారం చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క మాట్లాడుతూ భూభారతి చట్టం తోనే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధరణిని గంగలో తొక్కి భూభారథీని తీసుకు వచ్చామని తెలిపారు. భూమి తోనే ప్రజలకు ముడిపడి ఉందన్నారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీష్ బాబు మాట్లాడుతూ పోడు రైతులను అటవీశాఖ అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని, సమస్యకు పరిష్కరించాలని కోరారు. ప్రాణహిత చేవెళ్ల అంబేద్కర్ సుజల స్రవంతి ప్రాజెక్టును వెంటనే పనులనుప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విట్టల్, జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రి, ఎస్పీ శ్రీనివాసరావు, సంయుక్త కలెక్టర్లు డేవిడ్, దీపక్ తివారి, కాగజ్నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్ల, జిల్లా అధికార యంత్రాంగం, సిర్పూర్నియోజకవర్గంలోని అన్ని మండలాల తాసిల్దారులు, ఎంపీడీవోలు అధికారులు పాల్గొన్నారు.













# రైతులను ఇబ్బంది పెడితే ఊరుకోం

## బీఆర్ఎస్ నాయకుల నిరసన
## మంత్రులను అడ్డుకున్న నాయకులు, కార్యకర్తల అరెస్ట్

**ముథోల్, మే 16 (ప్రభాత సమాచారం)**

రైతులను ఇబ్బంది పెడితే ఊరుకోబోమని, ధాన్యం కొనుగోళ్లలో తరుగు పేరిట కోత విధించవద్దని, ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని బీఆర్ఎస్ ముథోల్ నియోజకవర్గ నాయకులు డిమాండ్ చేస్తూ శుక్రవారం కుంటాల మండలానికి వచ్చిన రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్కను అడ్డుకోవడానికి యత్నించారు. వారిని పోలీసులు అరెస్టు చేసి నర్సాపూర్ (జీ) పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ముథోల్ నియోజకవర్గ బీఆర్ఎస్ సమన్వయ సమితి సభ్యుడు డాక్టర్ కిరణ్ కొమ్రేవార్, జడ్పీ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్ మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో తాలు, తప్ప పేరిట క్వింటాలుకు 5 కిలోలు కోత విధించడం అన్యాయమని, రైతులకు అన్యాయం చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు బంధు బందైపోయిందన్నారు. కల్యాణలక్ష్మీతో పాటు తులం బంగారం ఇస్తామని ఇప్పటికీ అమలు చేయలేదన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు చేసే వరకూ ప్రశ్నిస్తునే ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుంటాల మండల నాయకులు దత్తాద్రి, బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్‌చార్జి దశరథ్, రజినీకాంత్, శ్రీనివాస్, పోశెట్టి, రమేశ్, లక్ష్మణ్, మహేశ్, రావుల పోశెట్టి, రవి, సజన్ ఉన్నారు.



**అరెస్టయిన నాయకులతో ఫోన్‌లో మాట్లాడిన కేటీఆర్...**

ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని కుంటాల మండలానికి వచ్చిన మంత్రులను బీఆర్ఎస్ నాయకులు అడ్డుకోవడంతో వారిని పోలీసులు అరెస్ట్ చేసి నర్సాపూర్ పోలీస్‌స్టేషన్ తరలించారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముథోల్ నియోజకవర్గ బీఆర్ఎస్ సమన్వయ సమితి సభ్యుడు విలాస్ గాదేవార్‌తో ఫోన్‌లో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కేసులు పెట్టినా భయపడవద్దన్నారు. మరిన్ని పోరాటాలకు సిద్ధంగా ఉండాలన్నారు. పోలీస్‌స్టేషన్ నుంచి 2గంటల్లో విడుదల చేయకపోతే బీఆర్ఎస్ లీగల్‌టీంను పంపిస్తానని నాయకులు, కార్యకర్తలకు కేటీఆర్ భరోసానిచ్చారు. ఆయన వెంట ముథోల్ నియోజకవర్గ బీఆర్ఎస్ సమన్వయ సమితి సభ్యులు కిరణ్, శ్యాం సుందర్, బీఆర్ఎస్ నాయకులున్నారు.



# బైండోవర్ నిబంధనలు అతిక్రమించిన యువకుడు

**మందమర్రి, మే 16 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని రామన్ కాలనీకి చెందిన పాత నేరస్తుడు ధనుకుంట్ల మునియప్ప బైండోవర్ నిబంధనలు అతిక్రమించడంతో తహశీల్దార్ ఎదుట హాజరు పరిచినట్లు పట్టణ ఎస్సై రాజశేఖర్ తెలిపారు. పాత నేరస్తుడు నిబంధనలు అతిక్రమించడంతో శుక్రవారం అదుపులోకి తీసుకొని నోటీసులు అందచేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... పాత నేరస్తుడు సత్ప్రవర్తనతో నడుచుకుంటానని చెప్పడంతో గతంలో మండల తహసిల్దార్ ముందు బైండ్ ఓవర్ చేయడం జరిగిందని, అయినప్పటికి సదరు యువకుడు మళ్లీ నేరాలకు పాల్పడడంతో బైండోవర్ నిబంధనలు అతిక్రమించినందుకు గాను అదుపులోకి తీసుకుని తహసిల్దార్ హాజరు పరిచి నోటీసులు జారీ చేయడం జరిగిందని, నోటీసు ప్రకారం ఆ యువకుడు వారం రోజుల లోపు బైండోవర్ షరతుల ప్రకారం 2 లక్షల రూపాయల జరిమానా చెల్లించాలని, లేనిపక్షంలో ఆరు నెలల జైలు శిక్ష విధించడం జరుగుతుందని స్పష్టం చేశారు.

# గోనె సంచుల కోసం రైతుల గోస

**మామడ, మే 16 (ప్రభాత సమాచారం)**

మండలంలోని పొన్కల్ గ్రామంలో ఐకే పీ కొనుగోలు కేంద్రం వద్ద శుక్రవారం రైతులు గోనె సంచల కోసం పడిగాపులు కాస్తున్నారు. రైతులు అహర్నిశలు కష్టపడి పండించిన పంటలు అమ్మాలంటే అవస్థలు పడవలసిందే. సుమారు 5000 గోనె సంచులు కోసం రెండు వందల పైన రైతులు రావ డంతో నిర్వాహకులు రెండు రోజుల క్రితం టోకెన్ తీసుకున్న వారికి సంచులను ఇచ్చారు. గ్రామంతో పాటు చుట్టుపక్క 5 గ్రామాలకు ఇదే ఒక సెంటర్ ఉండడంతో రైతులు ఆకాశం వైపు చూస్తూ కొనుగోలు కేంద్రాల వద్దకు పరుగులు తీస్తున్నారు. ఇదివరకు వరి ధాన్యాన్ని డీసీఎంఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు చేసేవా రు దీంతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చక చకగా రైస్ మిల్లులకు ధాన్యాన్ని తరలించేవారు. ఈ సెంటర్ లేకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ కొనుగోలు కేంద్రాల వద్దనే పస్తులు ఉంటూ ధాన్యాన్ని కాపాడుకుంటున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి సంచుల కొరత లేకుండా చూడాలని రైతులు కోరుతున్నారు.



# డెంగ్యూ నిర్మూలనకు కృషి చేయాలి



**నిర్మల్, మే 16 (ప్రభాత సమాచారం)**

డెంగీ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ నిర్మల్ డీఎంహెచ్‌వో రాజేందర్ అన్నారు. జాతీయ డెంగీ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్మల్‌లో శుక్రవారం వైద్య సిబ్బంది భారీ ర్యాలీ తీశారు. డీఎంహెచ్‌వో మాట్లాడుతూ జిల్లాలో ప్రతి శుక్రవారం, మంగళవారం డ్రై డేగా పాటించి నీటి నిల్వలను తొలగించాలని, పరిసరాల శుభ్రత పాటించి దోమలను నిర్మూలించాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే దోమలు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వహణ అధికారి శ్రీనివాస్, డిప్యూటీ జిల్లా విస్తరణ అధికారి బారె రవీందర్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్, వైద్యాధికారులు తేజస్విని, మనిషా, డీపీహెచ్‌ఎన్‌వో సాయమ్మ, ఆరోగ్య పర్యవేక్షకులు భోజారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మహేందర్, మతిన్, ఆరోగ్య సహాయకులు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



## రైస్ మిల్లర్లు నిర్ధేశిత
# లక్ష్యాలను పూర్తి చేయాలి
### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, మే 16 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో కొనుగోలు కేంద్రాల నుండి కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించిన వరిధాన్యం లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళలతో కలిసి జిల్లాలోని రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన వరిధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. ధాన్యం విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. నిబంధనల ప్రకారం కొనుగోలు చేసిన ధాన్యాన్ని జిల్లాలోని రైస్ మిల్లుల సామర్థ్యానికి అనుగుణంగా కేటాయించిన ప్రకారం ధాన్యం తరలించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాల నుండి వచ్చే ధాన్యాన్ని రైస్ మిల్లర్లు త్వరగా దిగుమతి చేసుకొని వాహనాలను తిరిగి పంపించాలని తెలిపారు. రైస్ మిల్లులకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించే దిశగా చర్యలు తీసుకోవాలని, సి.ఎం.ఆర్. ప్రక్రియ వేగవంతం చేయాలని రైసిమిల్లర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.



# కొనుగోలు ప్రక్రియను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలి

**ఆదిలాబాద్, మే 16 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో యాసంగి ధాన్యం సేకరణ ప్రక్రియలో ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా సజావుగా సాగుతోందని జిల్లా రాజర్షి షా తెలిపారు. హైదరాబాద్ నుండి శుక్రవారం మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి రామకృష్ణారావుతో కలసి జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్ట ర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇప్పటివరకు జిల్లాల వారీగా కొనుగోలు చేసిన ధాన్యం, అంచనాల వివరాలను కలెక్టర్లతో సమీక్షిం చారు. రైతుల నుంచి వరి ధాన్యాన్ని సమర్థవంతంగా కొనుగోలు చేసి, వెంటనే మిల్లులకు తరలించాలని సూచించారు. లారీల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని, ఎక్కడా అధి కంగా తూకం వేయకూడదని అధికారులకు మంత్రి స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ జిల్లాలో యాసంగి (2024-25) సంవత్సరానికి గాను 467 మెట్రిక్ టన్నుల వరి పంట వస్తుందని అంచనా వేయడం జరిగిందని, రైతులకు మద్దతు ధర గ్రేడ్ -ఏ రకానికి రూపాయలు 2320/-, సాధారణ రకానికి రూపాయలు 2300/-, అదనంగా బోనస్ 500 రూపాయలు సన్న రకం ధాన్యానికి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో 26 మంది రైతులనుండి 110 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, టార్పాలిన్, ప్యాడి క్లినర్, గన్ని బ్యాగులు తూకం యంత్రాలు, ఇతర అవసరమైన సామాగ్రిని అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లుకు తరలించడం జరుగుతుందన్నారు.





## అక్రమ కలప స్వాధీనం

**ఇచ్చోడ, మే 16 (ప్రభాత సమాచారం)**

బజార్‌త్నూర్ మండలంలోని గిర్నూర్ గ్రామానికి చెందిన వడ్రంగి గద్దె శ్రీనివాస్ వద్ద కలపను శుక్రవారం స్వాధీనం చేసుకున్నట్లు ఇచ్చోడ ఎఫ్ఆర్వో పుండలీక్ తెలిపారు. ఇచ్చోడ మండలం చించోలికి చెందిన మతిన్ కలపను గద్దె శ్రీనివాసు విక్రయించాడు. సమా చారం అందుకున్న అటవీ అధికారులు గిర్నూర్‌లో తనిఖీ నిర్వహించి గద్దె శ్రీనివాస్ వద్ద రూ.25 వేల విలువ గల కలపను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎఫ్ఆర్వో తెలిపారు.

## అధికంగా మద్యం తాగి ఒకరి మృతి

**జైనథ్, మే 16 (ప్రభాత సమాచారం)**

మండలంలోని బెల్గాం గ్రామంలో అధికంగా మద్యం తాగి చౌహన్ (32) అనే వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాలు.. మహారాష్ట్ర నుంచి చౌహన్ ఇక్కడకు వలస వచ్చి రోజువారి కూలీగా పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గత రెండు రోజుల నుంచి అధిక మద్యం తాగడంతో మృతి చెందినట్లు తెలిసింది. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## ఉరేసుకుని రిటైర్డ్ ఉద్యోగి ఆత్మహత్య

**ఆదిలాబాద్, మే 16 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన రిటైర్డ్ ఉద్యోగి మచ్చ వీరయ్య (78) ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు వన్ టౌన్ సీఐ సునీలు కుమార్ తెలిపారు. గురువారం రాత్రి బాత్‌రూంలో ఐరన్ రాడ్‌కు ఉరేసుకుని కనిపించాడు. గత రెండేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన కళ్లు సరిగ్గా కనిపించకపోవడంతో ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. మృతుడి కుమారుడు శ్రీనివాస్ ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వివరించారు.

## రైలు ఢీకొని ఒకరు మృతి

**కాగజ్‌నగర్, మే 16 (ప్రభాత సమాచారం)**

కాగజ్‌నగర్ రాళ్లపేట రైల్వే స్టేషన్ల మధ్య వంజీరి రైల్వే గేటు సమీపంలో శుక్రవారం రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. పట్టాలు దాటుతుండగా బల్లార్షా నుంచి మంచిర్యాల వైపు వెళ్లే రైలు ఢీకొని వ్యక్తి మృతి చెందినట్లు హెడ్ కానిస్టేబుల్ సురేష్ తెలిపారు.

## తండ్రిని చంపిన తనయుడికి జైలు

**ఆదిలాబాద్, మే 16 (ప్రభాత సమాచారం)**

మద్యానికి బానిసై డబ్బులు ఇవ్వనందుకు తండ్రిని చంపిన తనయుడికి ఐదేళ్ల జైలుశిక్ష విధిస్తూ జిల్లా జడ్జి ప్రభాకర్ రావు తీర్పు నిచ్చినట్లు లైజన్ అధికారి పండరి తెలిపారు. పట్టణంలోని కేఆర్కే కాలనీకి చెందిన ముదిగంపల్లి సురేశ్ 2021 జూలై 25న బండతో తండ్రిని కొట్టి హత్య చేశాడు. సురేష్ తాగుడుకు బానిసై తండ్రితో తరచూ గొడవ పడేవాడు, మద్యం కోసం డబ్బులు అడిగేవాడని, ఇవ్వకపోవడంతో తండ్రిని చంపినట్లు తల్లి ముదిగంపల్లి లక్ష్మి మావల స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కోర్టుడ్యూటీ అధికారి సంతోష్ 11మంది సాక్ష్యులను కోర్టులో హాజరుపర్చగా, పీపీ మధుకర్ నేరం రుజువు చేయడంతో జడ్జి తీర్పునిచ్చినట్లు వివరించారు. ఐదేళ్ల జైలు శిక్ష, రూ.వెయ్యి జరిమానా విధించారు.

## 20 ఇసుక ట్రాక్టర్లు సీజ్

**మంచిర్యాల, మే 16 (ప్రభాత సమాచారం)**

ముల్కల్ల ఇసుక రీచ్‌కు వెళ్లే రహదారిలో శుక్రవారం హాజీపూర్ పోలీసులు 20 ట్రాక్టర్లను సీజ్ చేశారు. ఇటీవల ముల్కల్ల ఇసుక రీచ్‌కు వెళ్లే జాతీయ రహ దారిపై ఇసుక ట్రాక్టర్ ఢీ ఒకరు మృతి చెందడంతో ఎస్సై స్వరూప్‌రాజ్ ఆధ్వర్యంలో తనిఖీ చేపట్టారు. 20 ట్రాక్టర్లను స్టేషన్‌కు తరలించారు.

# ఫెన్సింగ్ తొలగించి.. ప్రభుత్వ భూమి స్వాధీనం

**ఆదిలాబాద్, మే 16 (ప్రభాత సమాచారం)**

మావల మండలం బట్టిసార్గాం శివారులోని న్యూహౌజింగ్ బోర్డుకు ఆనుకొని ఉన్న సర్వే నంబర్72లోని ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నట్లు తహసీల్దార్ వేణుగోపాల్ శుక్రవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశాల మేరకు ప్రభుత్వ భూమిలో వేసిన ఫెన్సింగ్‌ను సిబ్బంది పరిశీలించి విచారణ చేపట్టామన్నారు. అజుముల్ ఖాద్రి అనే వ్యక్తి భూమి తనదిగా పేర్కొంటూ ఫెన్సింగ్ వేశారన్నారు. అనంతరం కార్యాలయంలో రికార్డులను పరిశీలించగా భూమి సర్కారీ పోరం బోకు భూమిగా నమోదై ఉందన్నారు. సర్వే నంబర్ 72 ప్రభుత్వ భూమిలో ప్రవేశించ రాదని, ఎలాంటి ఆక్రమణలు చేయరాదని, ఆక్రమణలు చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుం టామని పేర్కొన్నారు.






## బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు



**లక్ష్మణచాంద, మే 16 (ప్రభాత సమాచారం)**

మామడ మండలం పరిమండల్ గ్రామానికి చెందిన బాలిక(17)కు తానూర్ మండలం భోసి గ్రామానికి చెందిన అబ్బాయితో లక్ష్మణచాంద మండలం కనకాపూర్‌లోని ఒక ఫంక్షన్ హాల్లో శుక్రవారం వివాహం నిర్వహిస్తున్నారు. వధువు మైనర్ అని సమాచారం అందడంతో అధికారులు అక్కడికి చేరుకుని నిలిపి వేశారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్ వైజర్ రజనీదేవి మాట్లాడుతూ 18 ఏళ్లలోపు అమ్మాయిలకు పెళ్లి చేయడం చట్టరీత్యా నేరమన్నారు. వివాహం జరిపిస్తే కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వధూవరుల తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. దీంతో ఇరుకుటుంబాలు అమ్మాయికి 18 ఏళ్లు నిండిన తర్వాత వివాహం చేస్తామని హామీపత్రం ఇవ్వవడంతో అధికారులు వెనుదిరిగారు. కార్యక్రమంలో బాలల సంరక్షణ అధికారి శ్రీనివాస్, చైల్డ్ లైన్ కో-ఆర్డినేటర్ నల్ల గంగాధర్, కౌన్సిలర్ శైలజ, సామాజిక కార్యకర్త కరుణశ్రీ, పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్, మామడ రెవెన్యూ ఇన్స్పెక్టర్ మిరాజ్, మామాడ కానిస్టేబుళ్లు రాజేందర్, నిఖిల్, దిలీప్, అంగన్వాడీ టీచర్ విజయ పాల్గొన్నారు.

# సంస్కృతికి నిలయాలు శిశు మందిరాలు



**ముథోల్, మే 16 (ప్రభాత సమాచారం)**

శ్రీ సరస్వతి శిశుమందిరాలు సంస్కృతి, సంప్రదాయాలకు నిలయాలని విద్యారణ్య భారతి స్వామి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఏపీ నగర్‌లో శ్రీ సరస్వతి శిశుమందిర్ సుభద్ర నిలయం పాఠశాల కాలనీ శాఖను ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్‌తో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన పూజలు చేసి మాట్లాడారు. సరస్వతి శిశుమందిరాల్లో చదివిన విద్యార్థులకు చదువుతోపాటు సంస్కృతి, సంప్ర దాయాలు, దేశభక్తి అలవడుతాయని పేర్కొన్నారు. ఇలాంటి పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం, దాతలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఆదిలాబాద్ విభాగ్ కార్యదర్శి దామోదర్, జిల్లా కార్యదర్శి కిషన్, నాగేశ్, సాయినాథ్ పాల్గొన్నారు.

## నిజాయతీ చాటుకున్న యువకుడు



**ముథోల్, మే 16 (ప్రభాత సమాచారం)**

బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తుడు పోగొట్టుకున్న బ్యాగును యువకుడు అప్పగించి నిజాయతీ చాటుకున్నాడు. నిజామాబాద్ జిల్లాకు చెందిన ప్రకాశ్ కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం బాసరకు వచ్చారు. గోదావరి నదిలో స్నానాలు ఆచరించారు. పుష్కర ఘాట్ వద్ద రెండు సెల్‌ఫోన్‌లు, బ్యాగును మరిచిపోయారు. అక్కడే ఉన్న యువకుడు మారుతి గమనించి ప్రకాశ్‌కు బ్యాగు, సెల్‌ఫోన్‌లుతిరిగి అప్పగించాడు. యువకుడిని స్థానికులు అభినందించారు.

## గోదావరి నదిలో పడి యువకుడు మృతి

**ముథోల్, మే 16 (ప్రభాత సమాచారం)**

బాసర గోదావరి నదిలో ప్రమాదవశాత్తు యువకుడి పడి మృతి చెందినట్లు ఎస్సై శ్రావణి తెలిపారు. బిహార్‌కు చెందిన శర్మ దిల్‌కుష్ (19) బాసరలో హమాలీ పనిచేస్తున్నాడు. తన కుటుంబ సభ్యులతో కలిసి కొన్నిరోజుల క్రితం ఇక్కడకు వచ్చాడు. శుక్రవారం బాసర గోదావరి రెండో ఘాట్ వద్ద స్నానాలు ఆచరించేందుకు కుటుంబ సభ్యులురాగా, ప్రమాదవ శాత్తు నీటిలో మునిగాడు. ఈత రాకపోవడంతో మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. కుటుంబ సభ్యులు సమాచారం అందించడంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. గజ ఈతగాళ్లతో గాలించి యువకుడి మృతదేహాన్ని ఒడ్డుకు చేర్చారు. మృతదేహాన్ని భైంసా ప్రభుత్వ ఏరియాస్పత్రికి తరలించారు.

## ఇచ్చోడ అగ్నిమాపక శాఖ అధికారిగా ఎండీ షఫీ

**ఇచ్చోడ, మే 16 (ప్రభాత సమాచారం)**



ఇచ్చోడ అగ్నిమా పక శాఖ అధికారిగా ఎండీ షఫీ నియమితులయ్యారు. గత కొన్ని రోజుల నుంచి ఇచ్చోడ అగ్నిమాపక అధికారిగా సీనియర్ ఫైర్‌మెన్ గా కొనసాగుతూ వచ్చారు. నిజామాబాద్ అగ్నిమాపక శాఖ అధికారిగా పని చేస్తు న్న షఫీని ఇక్కడికి బదిలీ చేసింది. శుక్రవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు.

## ట్రాక్టర్ కిందపడ్డ మహిళా కూలీ మృతి

**ఖానాపూర్, మే 16 (ప్రభాత సమాచారం)**



ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ పంచాయతీ పరిధి గంగాయిపేట్ గ్రామ శివారులో ఇటుకబట్టి వద్ద ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కింద పడి గిరిజన కూలీ మృతి చెందింది. ఈ సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్సై రాహుల్ గైక్వాడ్ తెలిపిన వివరాల ప్రకారం.. గం గాయిపేట్ గ్రామానికి చెందిన మేస్రం స్వప్న (35) ఇటుక బట్టి వద్ద ట్రాక్టర్ ఇటుకలు నింపేందుకు వెళ్లింది. ఇటుకలు నింపిన తర్వాత ట్రాక్టర్‌ను రివర్స్ తీసుకుంటుండగ ఆమెకు తగిలి కింద పడింది. దీంతో ఆమెపై నుంచి ట్రాక్టర్ టైరు వెళ్లడంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం నిర్మల్‌కు తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందింది.

## పశువులను గోశాలకు తరలింపు

**మంచిర్యాల, మే 16 (ప్రభాత సమాచారం)**

క్యాతన్‌పల్లి పురపాలకం పరిధిలో రోడ్లమీద సంచరిస్తూ పాదచారులను, వాహనదారులకు భయభ్రాంతులకు గురి చేస్తు ఇబ్బందిగా మారిన పశువులను గోశాలకు తరలించేస్తామని పుర కమిషనర్ రాజు, ఎస్సై రాజశేఖర్ హెచ్చరించారు.

## నేడు రెవెన్యూ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రాక

**ఆదిలాబాద్, మే 16 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర రెవెన్యూశాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ అరవింద్ కుమార్ శనివారం జిల్లాలో పర్యటించనున్నారు. మధ్యాహ్నం 3గంటలకు ఉట్నూర్ మండల కేంద్రానికి చేరుకుంటారు. ఐటీడీఏ పీవో, ఇతర అధికారులతో పలు అంశాలపై సమీక్షించనున్నారు. 5.30కు ఆదిలాబాద్ చేరుకుని, అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు.

## ఎల్లంపల్లి ప్రాజెక్ట్ వద్ద బర్డ్‌వాచ్



**మంచిర్యాల, మే 16 (ప్రభాత సమాచారం)**

ఎల్లంపల్లి ప్రాజెక్ట్ వద్ద శుక్రవారం లక్షెట్టిపేట అటవీ రేంజ్ పరిధిలోని అధికారులు బర్డ్‌వాచ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. లక్షెట్టిపేట అటవీ రేంజ్ అధికారి సుభాష్, డిప్యూటీ రేంజ్ అధికారి హఫీజొద్దీన్, గోపీ, ఎఫ్ఎస్ఓలు అల్తాఫ్‌హుస్సెన్, అహ్మద్ పాల్గొన్నారు. ప్రాజెక్ట్ నీటిలో చెట్లపైనే కాకుండా పరిసర ప్రాంతాల్లో పలు రకాల పక్షులను గుర్తించారు. నారాయణపక్షి, చిత్వా, నలంచి, చిట్టిపావురం, చెరువుకొంగ, గోరింక, తెల్ల మొండం, వైట్ త్రోటెడ్ కింగ్ ఫిషర్, రెడ్-వాటిల్డ్ ల్యాపింగ్, గ్రీన్‌బీ ఈటర్, బార్న్ స్వాలో, జంగిల్ బబ్లర్, పర్పుల్ సన్‌బర్డ్, ఏషియన్ కోయల్ 22 రకాల పక్షులు కనిపించినట్లు అటవీ రేంజ్ అధికారి సుభాష్ తెలిపారు.

## కడుపునొప్పి భరించలేక యువకుడి ఆత్మహత్య

**తిర్యాణి, మే 16 (ప్రభాత సమాచారం)**

కడుపునొప్పి భరించలేక యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్సై శ్రీకాంత్ కథనం ప్రకారం.. మండలంలోని దేవాయిగూడ పంచాయతీ పరిధిలోని చందగూడ గ్రామానికి చెందిన కుర్సెంగ గోపాల్ (27) గత మూడేళ్లుగా తీవ్రమైన కడుపునొప్పితో బాధపడేవాడు. స్థానికంగా మందులు వాడినా నొప్పి తగ్గలేదు. ఈ క్రమంలో మనస్తాపం చెంది గురువారం మధ్యాహం గ్రామశివారులోని పంట చేనులో గుర్తు తెలియని పురుగుల మందు తాగాడు. ఈ విషయాన్ని సోదరి కమలకు ఫోన్ చేసి చెప్పాడు. కుటుంబ సభ్యులు ఘటన స్థలానికి చేరుకుని గోపాల్‌ను గోలేటిలోని సింగరేణి ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం మంచిర్యాలలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందినట్లు ఎస్సై పేర్కొన్నారు. మృతుడి తండ్రి రాము ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ఇచ్చోడ, మే 16 (ప్రభాత సమాచారం)**

మండలంలోని ఇచ్చోడ, నర్సాపూర్ సబ్‌స్టేషన్ల పరిధిలో మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఇంచార్జీ ఏఈ రాజు తెలిపారు. ఉ॥10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.




## వీరమల్లు డేట్ ఫిక్స్ చేశాడు..

పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్(Pawan Kalyan) చిత్రం 'హరి హర వీర మల్లు' సినిమా నుంచి బిగ్ అప్ డేట్ వచ్చేసింది. ఈ సినిమాను 2025 జూన్ 12న విడుదల చేయనున్నట్లుగా మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. క్రిష్ జాగర్లమూడి, ఏఎం జ్యోతి కృష్ణ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో పవన్ సరసన నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటించింది. ఈ సినిమా 17వ శతాబ్దపు మొఘల్ సామ్రాజ్యం ఆధారంగా రూపొందించబడింది. గతం లో సోషల్ మీడియా వేదికగా నిర్మాత తన ఆనందాన్ని పంచుకుంటూ.. "చిత్రీకరణ పూర్తయింది. ఇక థియేటర్లలో కలుసుకునే రోజులు దగ్గరలోనే ఉన్నాయి. అద్భుతమైన పాటలు, పవర్‌ఫుల్ ట్రైలర్‌ను త్వరలో విడుదల చేయనున్నాం." అని వెల్లడించారు.ఈ చిత్రం మొదటి నుంచి అనేక సార్లు వాయిదా పడుతూ వచ్చింది. గతంలో మే 9 విడుదల తేదీని ప్రకటించినప్పటికీ, షూటింగ్ పెండింగ్ ఉండటంతో విడుదలను మళ్ళీ రీషెడ్యూల్ చేశారు. అయితే, ఎట్టకేలకు జూన్ 12న విడుదల ఫిక్స్ చేసుకున్నాడు వీరమల్లు. ప్రస్తుతం ఈ చిత్రం పోస్ట్-ప్రొడక్షన్ పనులు వేగంగా సాగుతున్నాయి. డబ్బింగ్, రీ-రికార్డింగ్, విజువల్ ఎఫెక్ట్స్ వర్క్ జోరుగా కొనసాగుతోంది.



## జెట్ స్పీడ్ లో మురుగదాస్ 'మధరాసి'..

శివకార్తికేయన్ హీరోగా నటిస్తున్న తమిళ యాక్షన్ థ్రిల్లర్ 'మధరాసి' త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాకు ప్రముఖ దర్శకుడు ఏఆర్ మురుగదాస్ దర్శకత్వం వహిస్తున్నారు. కథను కూడా ఆయనే రచించారు. సినిమా ప్రస్తుతం చివరి దశ షూటింగ్‌లో ఉంది. మేకర్స్ ప్రస్తుతం ఫైనల్ షెడ్యూల్‌ను పూర్తి చేయడంపై దృష్టి పెట్టారు. తాజా సమాచారం ప్రకారం, 'మధరాసి' యూనిట్ తదుపరి షెడ్యూల్‌ను శ్రీలంకలో ప్లాన్ చేసింది. అక్కడి చిత్రీకరణతో సినిమా పూర్తవుతుందని చెబుతున్నారు.ఇక ఈ చిత్రం పాన్ ఇండియా లెవెల్ లో విడుదల కానుంది. తమిళంతో పాటు, తెలుగు, కన్నడ, మలయాళ భాషల్లో 'మధరాసి' ఒకేసారి థియేటర్లకు రానుంది. హిందీ భాషలో మాత్రం ఈ సినిమాను 'దిల్ మధరాసి' అనే టైటిల్‌తో విడుదల చేయనున్నారు. దక్షిణాది మార్కెట్‌తో పాటు బాలీవుడ్ ప్రేక్షకులను కూడా ఈ మూవీ ఆకర్షించేలా మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ లక్ష్మీ మూవీస్ నిర్మిస్తోంది.తారాగణం విషయానికి వస్తే, రుక్మిణి వసంత ఈ సినిమాలో కథానాయికగా కనిపించనుంది. మెయిన్ విలన్ గా విద్యుత్ జమ్వాల్ నటిస్తున్నారు. ఈ సినిమాకు సంగీతాన్ని అనిరుధ్ రవిచంద్రన్ అందిస్తున్నారు. శివకార్తికేయన్ - అనిరుధ్ కాంబినేషన్ ఇప్పటికే అనేక హిట్ ఆల్బమ్స్‌ను అందించింది. 'మధరాసి' పాటలు కూడా అందరిని ఆకట్టుకునేలా ఉండనున్నాయి.సెప్టెంబర్ 5, 2025న 'మధరాసి' ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. మురుగదాస్ దర్శకత్వం, శివకార్తికేయన్ యాక్షన్, అనిరుధ్ సంగీతం, ఈ ముగ్గురి కాంబినేషన్ వల్ల సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ మూవీ యాక్షన్, థ్రిల్లింగ్ మూమెంట్స్‌తో ఆడియన్స్‌ను ఆకట్టుకుంటుందని మేకర్స్ నమ్మకం తో ఉన్నారు.



## రుక్మిణి ఎంట్రీతో భారీ హైప్

కేజీఎఫ్ ఫేమ్ ప్రశాంత్ నీల్- ఎన్టీఆర్ కాంబోలో తెరకెక్కుతున్న హై యాక్షన్ ఎంటర్ టైనర్ #NtrNeel ప్రాజెక్టు పై రోజురోజుకు అంచనాలు పెరిగిపోతున్నాయి. ఈ సినిమాకు సంబంధించిన ప్రతీ అప్డేట్స్ కోసం జూనియర్ ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా మరో ఇంట్రెస్టింగ్ అప్డేట్ నెట్టింట వైరల్ గా మారింది. ఇందులో కన్నడ బ్యూటీ రుక్మిణి వసంత్ ఎన్టీఆర్ జోడిగా జతకట్టనున్నట్లు ప్రచారం జరుగుతోంది. నటి రుక్మిణీ బసంత్ 'సప్త సాగరదాచే ఎల్లో' చిత్రంలో తన నటనతో ప్రేక్షకులను ఫిదా చేసింది. ఇప్పుడు ఎన్టీఆర్-నీల్ చిత్రంలో కూడా ఆమె పాత్ర చిత్రానికి ఒక ఇంటెన్స్ ఎమోషన్ ని జోడిస్తుందని, అలాగే కథకు ఊహించని మలుపు తెస్తుందని సమాచారం. అంతేకాదు కాదు మరో పాన్ ఇండియా బ్యూటీ కూడా ఇందులో భాగం కాబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. నేషనల్ క్రష్ రష్మిక కూడా ఈ చిత్రంలో మరో కీలక పాత్ర పోషిస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఆమె పాత్ర చిన్నదే అయినప్పటికీ .. సినిమా గ్రాఫ్‌ను మారుస్తుందని టాక్. ఈ సినిమాతో రష్మిక మొదటిసారి ఎన్టీఆర్ తో స్క్రీన్ షేర్ చేసుకోబోతుంది. అయితే కొంతమంది రష్మిక ఐటం సాంగ్ లో కూడా కనిపించే అవకాశం ఉందని అంటున్నారు. ఏదేమైనప్పటికీ రష్మిక ప్రజెన్స్ .. ఈ సినిమాకు మరో పాన్ ఇండియా వేటేజ్ జోడిస్తుంది. ఎందుకంటే.. పుష్ప 2, యానిమల్ తర్వాత నార్త్ లో రష్మిక ఫ్యాన్ ఫాలోయింగ్ బాగా పెరిగింది. 1996 నేపథ్యంలో బంగ్లాదేశ్ లో నివసిస్తున్న తెలుగు వలసదారుల చుట్టూ ఈ సినిమా కథ తిరుగుతుంది. భారీ బడ్జెట్ తో రూపొందుతున్న ఈ చిత్రాన్ని మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ దశలో ఉంది. జూన్ 25, 2025లో విడుదల ఈ చిత్రం విడుదల కానుంది.

# భక్తజన సందోహం..

## రెండో రోజు భారీగా తరలివచ్చిన ప్రజలు

- పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు
- రోజు లక్షమంది వరకు వస్తున్నట్లు అంచనా
- భక్తుల రాక మేరకు ఏర్పాట్లు చేస్తున్న అధికారులు
- దగ్గరుండి పర్యవేక్షిస్తున్న కలెక్టర్ రాహుల్ శర్మ









సరస్వతి పుష్కరాలు భక్తజనసందోహం మధ్య సందడిగా సాగుతున్నాయి. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో సరస్వతి నదీ తీరం వద్ద ఏర్పాటైన ఘాట్ల వద్ద పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. తొలిరోజు 80వేల మంది వరకు భక్తులు నదిలో పుణ్య స్నానాలు చేసినట్లు అధికారులు తెలిపారు. ఇక రెండోరోజు శుక్రవారం సైతం భక్తులు భారీగా తరలివచ్చారు. ప్రభుత్వం పుష్కరాల నిర్వహణ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసింది. జిల్లాల వారీగా బాధ్యతలు కట్టబెట్టిన అధికారులు ఘాట్ల వద్ద పర్యవేక్షణ చేపట్టారు. ప్రతి ఘాట్ వద్ద శుభ్రత, తాగునీరు, పారిశుధ్యానికి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పుష్కర స్నానానికి వచ్చే వారు నిబంధనలు పాటించాలని, నిర్దేశిత మార్గాల్లోనే ప్రయాణించాలని అధికారులు సూచిస్తున్నారు. పుష్కరాలకు కోట్లాది భక్తుల రాకపోకలు ఉండే అవకాశం ఉండటంతో అధికారులు అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

## పాలమూరులో అందాల భామలు



శివాలయం వద్ద మిస్‌వరల్డ్ పోటీదారులతో కలెక్టర్ విజయేందిర, ఎస్పీ జానకి, అడిషనల్ కలెక్టర్ శివేంద్ర



మొక్కలు నాటుతున్న విదేశీ సుందరీమణులు



పురాతన కళాఖండాల విశిష్టతను వివరిస్తున్న ప్రత్యేక గైడ్ శివనాగిరెడ్డి



కళాకారుల ప్రదర్శనలు తిలకిస్తున్న నాయకులు, విదేశీ అందగత్తెలు..



జాతీయ జెండాతో మిస్ఇండియా..



మహిళా సంఘాలు తయారు చేసిన వస్తువులను పరిశీలిస్తున్న విదేశీ వనితలు



బస్సులో తిరుగు ప్రయాణం అవుతున్న సుందరాంగులు

# జోరువాన.. ఇబ్బంది పడ్డ జొన్న రైతులు







**ఇచ్చోడ, మే 16 (ప్రభాత సమాచారం)**

ఇచ్చోడ, సిరికొండ మండలాల్లో శుక్రవారం ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. ఇచ్చోడ, సిరికొండ మండలాల యార్డుల్లో జొన్నలు విక్రయించడానికి వచ్చిన రైతులు ఇబ్బంది పడ్డారు. టార్పలిన్‌లు కప్పి ధాన్యం తడసిపోకుండా కాపాడుకున్నారు. సిరికొండలో మార్కెట్ యార్డు ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు. గాలులతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

**భీంపూర్ మండలంలో..**

భీంపూర్ మండలంలోని నిపాని, పిప్పల్‌కోటి, తదితర గ్రామాల్లో శుక్రవారం సాయంత్రం మోస్తారు వర్షం కురిసింది. అక్కడక్కడ జొన్నలను చేల నుంచి తీసుకెళ్లేందుకు రైతులు ఇబ్బంది పడ్డారు.

**- తాంసిలో పిడుగుపాటుకు రావి చెట్టు దగ్ధం**
**- పలు చోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం**

**ఇంద్రవెల్లి మండలంలో..**

మండల కేంద్రంతోపాటు గ్రామాల్లో శుక్రవారం రాత్రి భారీ వర్షం మొదలైంది. పలు చోట్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగింది. ఉక్కపో తతో ఇబ్బంది పడ్డ ప్రజలు వర్షంతో ఉపశమనం పొం దారు.

**రావి చెట్టుపై పిడుగు.. తప్పిన ప్రమాదం...**

తాంసి మండల కేంద్రంతోపాటు పొన్నారి, హస్నాపూర్, వడ్డాడి, కప్పర్ల, గిరిగామ గ్రామాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసింది. తాంసి మండల కేంద్రం సమీపంలోని పాఠశాల వెనకాల పంట చేనులో రావి చెట్టుపై పిడుగు పడింది. పిడుగు ధాటికి రావి చెట్టు పూర్తిగా దగ్ధమైంది. ఆ సమయంలో చెట్టు ప్రాంతంలో అక్కడ ఎవరూ లేక పోవడంతో ప్రమాదం తప్పిందని గ్రామస్తులు తెలిపారు.

## క్రాప్ హాలిడే ప్రకటించుకున్న రైతులు

### రోడ్డుకు అడ్డంగా జేసీబీతో కాల్వతీసి నిరసన



**బోథ్, మే 16 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రం నుండి కుచులాపూర్ మీదుగా అడెల్లి దేవస్థానానికి వెళ్లే లింకు రోడ్డు కబ్జాకు గురైందని శుక్రవారం పలువురు రైతులు ఆరోపించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ రోడ్డుకు ఆనుకొని భూమి ఉన్న ఇద్దరు రైతులు కలిసి 33 ఫీట్లు ఉన్న రోడ్డును కబ్జా చేసుకుంటూ ఇప్పుడు కేవలం పది ఫీట్ల రోడ్డును మాత్రమే మిగిల్చారని అన్నారు. అంతే గాకుండా రైతులకు వెళ్లడానికి సరైన దారి లేదని ఆ రోడ్డు వెంట వెళ్లే రైతులు స్వచ్ఛందంగా క్రాప్ హాలిడే ప్రకటించుకున్నట్లు తెలిపారు. ఈ సమస్య పరిష్కారం అయ్యేంతవరకు అటువైపు నడవ కుండా, వెళ్ళకుండా రోడ్డుకు అడ్డంగా కాల్వ తీసి తమ నిర సనను వ్యక్తపరిచామని అన్నారు. కబ్జాకు గురైన రోడ్డుపై బోథ్ తహసిల్దార్ సుభాష్ చంద్ర, స్థానిక ఎస్సై ప్రవీణ్ కుమార్‌లను రైతులు కలిసి సమస్యలను దృష్టిలో ఉంచుకొని శాశ్వతంగా రోడ్డు మార్గాన్ని తొందరగా పరిష్క రించాలని వినతి పత్రం అందించారు.

# డెంగీ, మలేరియాపై అప్రమత్తంగా ఉండాలి

**- దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి**
**- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా**





**ఆదిలాబాద్, మే 16 (ప్రభాత సమాచారం)**

దోమలతో వ్యాప్తి చెం దే డెంగీ, మలేరియా, ఫైలేరియా తదితర వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా అన్నారు. జా తీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఆదిలాబాద్ పట్టణంలోని కేఆర్కే కాలనీలోని బస్తీ దవాఖానలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కలెక్టర్ రాజర్షి షాకు డీఎంహెచ్‌వో పూలమొక్కను అందజేసి స్వాగతం పలికి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులపై అన్ని శాఖల సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించి పరిసరాలను శుభ్రం చేసుకోవాలన్నారు. మురుగునీటితో దోమ లార్వా వ్యాప్తి చెందుతుందని తెలిపారు. డెంగీ, మలేరియా, వైరల్ ఫీవర్ కేసులు పెరిగితే వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. ప్రైవేట్ దవాఖానలో డెంగ్యూ నిర్ధారణ పరీక్షల యంత్రం లేదని కేవలం రిమ్స్ దవాఖానలోనే ఉందని స్పష్టం చేశారు. నీటి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఏఎంసీ పరీక్షలు నిర్వహించాలని, అవసరం ఉన్న సమయంలోనే ప్రభుత్వ వాహనంలోనే పంపించాలన్నారు. అంగన్‌వాడీ కోసం పక్కా భవనం నిర్మాణానికి ప్రతిపాదనలను పరిశీలిస్తామన్నారు. అనంతరం డీఎంహెచ్‌వో నరేందర్ రాథోడ్ మాట్లాడుతూ.. వ్యాధుల నివారణే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం టీబీ వ్యాధి గ్రామస్తులకు కలెక్టర్ నిక్షయా పోషన్ కిట్లను అందజేశారు. అనంతరం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కా ర్యక్రమంలో అదనపు డీఎంహెచ్‌వో సాధన, జిల్లా మలేరియా ఆఫీసర్ ఎం. శ్రీధర్, జిల్లా టీబీ నియంత్రణ అధికారి సుమలత, మున్సిపల్ కమిషనర్ సీవీఎన్ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

## డెంగ్యూ అవగాహన ర్యాలీ




**మంచిర్యాల, మే 16 (ప్రభాత సమాచారం)**

జాతీయ డెంగ్యూ దినోత్సవం సంద ర్భంగా నస్పూర్ పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డెంగ్యూ అవగాహన ర్యాలీని జిల్లా ఉప వైద్యాధికారులు అనిత, సుధాకర్ నాయక్‌లు జెండా ఊపి ప్రారంభించారు. ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం వద్ద నుంచి నస్పూర్ గేటు, కలెక్టరేట్ చౌరస్తా వరకు అవగాహన ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డెంగ్యూ నివారణలో ప్రజలు, స్వ చ్ఛంద సంస్థలు, గ్రామ పంచాయతీ, మున్సిపల్ అందరూ భాగస్వామ్యం కావాలని, తద్వారా దోమల నిర్మూలన చేయవచ్చున్నారు. డెంగ్యూ లాంటి జ్వరాలు రాకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో డెంగ్యూ నివారణకు అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. డెంగ్యూ పరీక్ష నిర్ధారణలో ఆయుస్మాన్ భవ ఆరోగ్య కేంద్రాల వరకు డెంగ్యూ కిట్లను పం పిణీ చేశామన్నారు. దోమల నిర్మూలనను చేపడితే డెంగ్యూ నివారణ జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వైద్యులు అనిల్ కుమార్, శివప్ర తాప్, అమన్, వెంకటేశ్వర్లు, సునిత, రమ్య, సబ్ యూనిట్ అధికారి నాందేవ్, జగదీశ్, జిల్లా మాస్ మీడియా అధికారి వెంకటేశ్వర్లు, ఆశ పాల్గొన్నారు.

## భూ సమస్యలశాశ్వత పరిష్కారానికి భూ భారతి

**ఆదిలాబాద్, మే 15 (ప్రభాత సమాచారం)**

భూ సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం భూ భారతిని నిర్వహిస్తుందని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా అన్నారు. భోరజ్ మండలంలోని తదితర గ్రామాల్లో శుక్రవారం భూభారతి సదస్సులను కలెక్టర్ సందర్శించారు. భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని, ప్రజలు ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భూ సమస్యలు ఉన్నవారు రెవెన్యూ సదస్సులో పాల్గొనాలని, దరఖాస్తులు స్వీకరించి నూతన చట్టం ప్రభుత్వ ఆదేశాల ప్రకారం భూ సమస్యలు పరిష్కారా నికి చర్యలు తీసుకుంటుమన్నామని వివరించారు. రైతులు, ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేయాలని కలెక్టర్ రెవెన్యూ బృందాలను ఆదేశించారు. రెవెన్యూ అధికారులు, సిబ్బందితో కలెక్టర్ సమావేశమై భూ భారతి దరఖాస్తుల పరిశీలన, విచారణ అంశాలపై మార్గనిర్దేశం చేశారు. రెవెన్యూ గ్రామాలలో నిర్వహించిన సదస్సుల సందర్భంగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు.

## సైబర్ నేరాలతో అప్రమత్తంగా ఉండాలి

**బోథ్, మే 16 (ప్రభాత సమాచారం)**

సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సీఐ వెంకటేశ్వరరావు అన్నారు. మండల కేంద్రంలోని సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, ఫోన్ ద్వారా తెలియని లింకులు వస్తే ఓపెన్ చేయవద్దన్నారు. ఇటీవల మండల కేంద్రానికి చెందిన వ్యక్తి ఇంస్టాగ్రామ్‌లో వచ్చిన లింకు ద్వారా దాదాపు ఐదు లక్షల రూపాయలు పోగొట్టు కోవడంతో వెంటనే అప్రమత్తమై సైబర్ క్రైమ్ నెంబర్ 1930 కు కాల్ చేయడంతో బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నామన్నారు. ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే 1930కి కాల్‌చేసి ఫిర్యాదు చేయాలన్నారు.